తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4
సంచిక : 19
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com

# ప్రజా మంటలు

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 07, జూన్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## కళ్ళతో చూసిస్తేనే నమ్మకం కుదురుతుంది -అభివృద్ధి అర్థం అవుతుంది

- గాయత్రీ భూగర్భ పంప్ హౌస్‌ను సందర్శించిన 500 ఇంజనీరింగ్ విద్యార్థులు
- ఇరిగేషన్ ప్రాజెక్టులో నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**కరీంనగర్ జూన్7(ప్రజా మంటలు):** సీయింగ్ ఈజ్ బిలివిం, కళ్ళతో ఏదైనా విషయాన్ని ప్రత్యక్షంగా చూస్తేనే వాస్తవికత అర్థం అవుతుందని, అందులో భాగంగానే 500 ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కరీంనగర్ జిల్లా

మిగతా... 2లో



## దేశంలో కర్నాటక తరహా ఫలితాలు

- ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు వస్తోంది
- లోక్‌సభతో పాటే అసెంబ్లీ ఎన్నికలు జరక్క పోవచ్చు
- కేంద్రమంత్రి గడ్కరీ నిజాయితీ పనిమంతుడు
- మీడియా సమావేశంలో ఎన్సీపి అధినేత పవార్

**శంభాజీనగర్,జూన్7(ప్రజా మంటలు):** దేశంలో ప్రస్తుతం బీజేపీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ శరద్ పవార్ అన్నారు. ఇటీవల కర్ణాటక ఫలితాలను పరిగణనలోకి తీసుకుని

మిగతా... 2లో



## మరో 48 గంటల్లో కేరళను తాకనున్న నైరుతి

- వాతావరణం అనుకూలంగా ఉందన్న ఐఎండి
- తెలంగాణలో మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్

**న్యూఢిల్లీ/హైదరాబాద్,జూన్7(ప్రజా మంటలు):** భారత వాతావరణ విభాగం శుభవార్త చెప్పింది. మరో 24 గంటల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకనున్నాయని ప్రకటించింది. మరో రెండు రోజుల్లో తొలకరి పలకరింపుతో దక్షిణాది ప్రజలు పులకరించపోనున్నారనే సంకేతాన్ని ఇచ్చింది. ఆ తర్వాత క్రమంగా అన్ని ప్రాంతాలకు మాన్‌సూన్ విస్తరించనుంది. ఇప్పటికే వాతావరణం అనుకూలంగా

మిగతా... 2లో



## కెసిఆర్ దృష్టికి రేషన్ డీలర్ల సమస్య

- కమిషన్ పెంపు, గౌరవ భృతిపై వివరిస్తా
- డీలర్ల సంఘం నేతలతో మంత్రి గంగుల చర్చలు

**హైదరాబాద్,జూన్7(ప్రజా మంటలు):** రేషన్ డీలర్ల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ హామీ ఇచ్చారు. రేషన్ డీలర్ల గౌరవ భృతి, కమిషన్ పెంపు అంశాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. కరోనా క్లిష్ట సమయంలో రేషన్ పంపిణీ చేశారని

మిగతా... 2లో



## కెసిఆర్ దక్షతతోనే జలాశయాలకు మహర్దశ

- నిండుకుండలా దర్శనమిస్తున్న ప్రాజెక్టులు
- సాగునీటి సంబరాల్లో మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల,జూన్7(ప్రజా మంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన దక్షతతో రాష్ట్రంలోని జలశయాలు నిండుకుండలా దర్శనమిస్తున్నాయని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ధర్మపురి ఎస్ హెచ్ గార్డెన్ లో నిర్వహించిన సాగునీటి దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగునీరు, కరెంటు లేక వ్యవసాయం చేసే పరిస్థితి దారుణంగా ఉండేదని అన్నారు.

మిగతా... 2లో



## కాళేశ్వరం జలానికి లక్ష జన హారతి

- సమైక్య పాలనలో సాగునీటిరంగం నిర్లక్ష్యం
- ఎస్ఆర్ఎస్పీని చూపి జిల్లాను మోసం
- కాళేశ్వరంతో నీటి గోస తీర్చిన కెసిఆర్
- వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

**సూర్యాపేట,జూన్7(ప్రజా మంటలు):** సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణ నీటిపారుదల రంగం నిర్లక్ష్యానికి గురైందని అందుకు ఎస్ఆర్ఎస్పీ నిదర్శనమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.

ఎస్ఆర్ఎస్పీని చూపి జిల్లా ప్రజలను మోసం చేస్తు వచ్చిన సీమాంధ్ర పాలకుల దోపిడీని కనిపెట్టిన తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ నీళ్లు, నిధులు,నియామకాల పేరుతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత నీటిపారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రాణహితతో కలిసి గోదావరి సజీవంగా ఉంటుందని మెడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి అక్కడి నుంచి తుంగతుర్తి, సూర్యాపేట,కోదాడ ప్రాంతాలకు నీళ్లు పారించారని ఆయన తెలిపారు.దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుదవారం సాగునీటి దినోత్సవాన్ని సూర్యాపేట జిల్లాలో ఘనంగా నిర్వహించారు. కాళేశ్వరంజలానికి-లక్ష జనహారతి పేరుతో చివ్వేంల మండల కేంద్రంలోని 71 డీబీయం కాళేశ్వరం జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్యపాలనలో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ లోని భూములు బీళ్లుగా మారాయి తప్ప చుక్క నీరు

మిగతా... 2లో

## తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణం

- ప్రత్యేక రాష్ట్రంతోనే నీటిగోస తీరింది
- సాగునీటి కాలువలు కళకళలాడుతున్నాయి
- కాంగ్రెస్ హయాంలో నీటిగోస తీర్చలే
- ఛత్తీస్‌ఘడ్‌లో సమస్యలు తీర్చని కాంగ్రెస్
- ఇక్కడ మాత్రం అడ్డం,పొడుగు మాటలు చెబుతారు
- నాటికీ నేటికీ తేడాను ప్రజలు గమనించాలి
- ములుగులో వాటర్ డే ఉత్సవాల్లో పాల్గొన్న కెటిఆర్



**ములుగు,జూన్7(ప్రజా మంటలు):** తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణ అని రుజువు చేసిన మహానాయకుడు కేసీఆర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. తెలంగాణ ఏర్పాటులో నీటి గోస తీర్చిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో ఎక్కడచూసినా నీటి సమస్యలే అని అన్నారు. ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండల్లా నిండుగా కనిపిస్తున్నయ్. మాడుపలిగేలా ఉన్న ఎర్రటి ఎండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతాయని కలలో కూడా అనుకున్నమా ఆలోచించాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగులో నిర్వహించిన వాటర్ డే వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్ది సంబురాల్లో భాగంగా సాగునీటి దినోత్సవం జరుపుకుంటున్నాం. కేసీఆర్ పట్టుదలతో నీళ్లు, నిధులు, నియామకాల్లో తెలంగాణకు న్యాయం జరగాలంటే స్వరాష్ట్రం ఏర్పడాలని 14 సంవత్సరాల పాటు పోరాటం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్‌లాంటి మేధావుల సహకారం, సారథ్యంలో తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసి ఎత్తిజెండా దించకుండా పోరాటం చేసి.. ఆ నాడు దాశరథి అన్న నా తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదు.. కోటిన్నర ఎకరాల మాగాణ అని రుజువు చేసిన మహానాయకుడు కేసీఆర్' అన్నారు. ముఖ్యమంత్రి సారథ్యంలో ఇవాళ సాగునీటి దినోత్సవ సంబురాలు జరుపుకుంటున్నాం. ఇక్కడికి హెలికాప్టర్‌లో వచ్చిన సమయంలో అంతా చూసుకుంటు వచ్చాం. ఎంతటి అద్భుతమైన దృశ్యం మన కండ్ల ముందటే కనిపిస్తున్నది. . ఒకప్పుడు ఎండకాలం వచ్చిందంటే సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు ఊళ్లకు వెళ్లాలంటే భయపడేవారు. ఊరికి వెళ్తే బిందెలు అడ్డం పెడతారో.. ఎక్కడ బోరింగ్ అడుగుతరో.. మోటరు అడుగుతరో.. అటు పైసలు లేక.. ప్రభుత్వం పట్టించుకోక అదోగతిపాలై ఆ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో, సమైక్య రాష్ట్ర పాలనలో ఎంతో గోస ఉండేదే అందరూ గుర్తు చేసుకోవాలి. ఆ బాధ, ఆ గోస నేడు ఉన్నదా? ఒకసారి గుండెలమీద చేయి వేసుకొని చెప్పాలని అన్నారు. 67 సంవత్సరాలపాటు తెలంగాణ రాక ముందు మనం అధికారం ఇచ్చింది కాంగ్రెస్‌కు కాదా? దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీ కాదా? మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో తాగునీరు ఇవ్వక సావగొట్టింది కాంగ్రెస్ కాదా? సాగునీరు ఇవ్వకుండా సతాయించింది కాంగ్రెస్ కాదా? ఇవాళ మళ్లీ వాళ్లే ముందటపడి

మిగతా... 2లో

## ప్రజానాడి




## రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ అధ్వాన్నం

- పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించడంలో విఫలం
- సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన భట్టి విక్రమార్క

**మహబూబ్‌నగర్,జూన్7(ప్రజా మంటలు):** రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ అధ్వాన్నంగా మారిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ కు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బహిరంగ లేఖ రాశారు. తాను చేపట్టిన పాదయాత్రలో పోలీస్ వ్యవస్థ గురించి ప్రతి గ్రామంలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన అంశాలు బాధ కలిగించాయని, ఇకనైనా ఈ పరిస్థితుల్లో మార్పు రావాలని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తప్పిదాలు తెలుసుకొని క్షేత్రస్థాయిలో పోలీసులు అధికార పార్టీ ఎమ్మెల్యేల ఆదేశాలు ప్రకారం కాకుండా.. చట్టబద్ధంగా పనిచేసే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పోలీసులతో చట్టబద్ధంగా, న్యాయం ఎటువైపు ఉందో చూసి బాధితుల పక్షాన నిలిచి వారికి అండగా నిలిచేలా చేయాలని సీఎం కేసీఆర్ ను డిమాండ్



చేశారు భట్టి విక్రమార్క. అలా జరగకుంటే చరిత్ర మిమ్మల్ని క్షమించదని హెచ్చరించారు. తెలంగాణలోని ప్రజా సమస్యలు తెలుసుకోవడమే

మిగతా... 2లో

## రెండేళ్లలో సంగమేశ్వర ఎత్తిపోతల పథకం పూర్తి

- చల్మేడలో ఎత్తిపోతల పథకానికి భూమిపూజ
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

**సంగారెడ్డి,జూన్7(ప్రజా మంటలు):** రెండేళ్లలో సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరందిస్తామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం చిన్న చల్మేడలో సంగమేశ్వర ఎత్తిపోతల పథకానికి భూమిపూజ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పది సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా 21 రోజుల పండుగ చేసుకుంటున్నామని, ఇవాళ అత్యంత ముఖ్యమైన రోజన్నారు. ఒకప్పుడు నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్ కరవు ప్రాంతాలుగా ఉండేవని, గతంలో ఈ ప్రాంత రైతులు నీళ్ల కోసం ఆకాశం వైపు చూసేవారని గుర్తు చేశారు.



మిగతా... 2లో

# తెలంగాణ కోటిన్నర ఎకరాల మాగాణం

మొదటిపేజీ తరువాయి..
అడ్డంపొడువు మాట్లాడితే నమ్ముదామా? అని ప్రశ్నించారు. లేదంటే మన గొంతు తడిపిన కేసీఆర్‌తో గళం కలిపి, భుజం తట్టి కేసీఆర్ మీరుకు ముందుకు నడవండి.. మీరు బాగుంటేనే పేదవారు బాగుంటారు.. రైతులు బాగుంటరు, వ్యవసాయం బాగుంటది అని చెప్పి వెన్నుతట్టి ప్రోత్సహి



ద్దామా? ఆలోచించాలన్నారు. . సంక్రాంతి గంగిరెద్దులోళ్లు బయలుదేరి వచ్చినట్లు ఎలక్షన్లు రాంగనే బయలుదేరి వచ్చినట్లు కాంగ్రెస్, బీజేపోళ్లు వస్తున్నరు. నోటికి వచ్చినట్లు అడ్డంపొడువు మాట్లాడుతరు. మాటలు ఎన్నైనా చెప్పొచ్చు. పక్కకే ఉన్నది
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం. నేను సూటిగా తెలంగాణ రైతులను అడుగుతున్నా.. ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఛత్తీస్‌గఢ్‌లో ఇంటింటికీ నల్లా నీరిచ్చే మొఖం లేదు కానీ.. తెలంగాణలో మాత్రం పెద్ద పెద్ద డైలాగులు కొడుతున్నారంటూ మంత్రి విమర్శించారు. తెలంగాణలో లాగే ఛత్తీస్‌గఢ్‌లో వరి, పత్తి సాగవుతుంది. అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి ఎన్ని క్వింటాళ్లు కొంటుందో తెలుసా? రైతులు ఎన్ని క్వింటాళ్లు సాగు చేసినా ప్రభుత్వం కొనుగోలు చేసేది 12 క్వింటాళ్లే. మిగతా ధాన్యమంతా మార్కెట్‌కు వెళ్లి మిల్లర్ ఎంత ఇస్తే అంతకు అమ్ముకోవాల్సిందే తప్ప.. ప్రభుత్వ రక్షణ లేదు. ప్రభుత్వ మద్దతు ధర లేదు. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అలా ఉంటే.. ఇక్కడకు వచ్చి కాంగ్రెస్ నేతలు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతరు. ఇక్కడ ఇంకా కొనసాయె వడ్లు.. ఇంక ఎన్నడు కొంటరు? ఇంకేం చేస్తరి ఎగిరెగిరిపడుతరు. అక్కడ ఇచ్చేది ఎకరానికి రూ.2వేలు కూడా పంట పెట్టుబడికి ఇచ్చేది లేదు. ఇక్కడ తెలంగాణలో ఎకరానికి రూ.10వేలు ఇస్తున్న కేసీఆర్ అదే కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నరు. అక్కడ మంచినీళ్లు ఇచ్చే మొఖం లేదన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 24 గంటల ఉచిత కరెంటు ఉన్నదా? మరి ఎవరి ఆదరిద్దాం.. ఎవరిని ప్రోత్సహిద్దామో ఆలోచించాలి. రైతులు, సాగు, తాగునీరు మాత్రమే కాదు.. ఎందుకు దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని కొందరు సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు. వారికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉన్నది' అని చెప్పారు. ఇక్కడున్న గిరిజన, లంబాడాలు ఎన్నో ఏళ్ల నుంచి మా తండాల్లో మా రాజ్యం ఉండాలి, మా ఊళ్లో మా సర్పంచ్ ఉండాలని దశాబ్దాల నుంచి గొంతు చించుకున్నా పట్టించుకున్న నాయకుడు లేడు. కేసీఆర్ వచ్చాకనే ఈ రాష్ట్రంలో 3,146 తండాలు, గూడాలు గ్రామ పంచాయతీలు అయిన మాట వాస్తవమే అయితే చప్పట్లతో హైదరాబాద్‌కు వినిపించేలా చెప్పాలి. ఎక్కడో హైదరాబాద్‌కు, అభివృద్ధికి దూరంగా విసిరేసినట్టు ఉన్న ములుగు ఒకనాడు.. తాలూక కేంద్రం కావాలంటే గగనం. గ్రామ పంచాయతి కూడా కాని ములుగు ఈ ఇవాళ మున్సిపాలిటీగా, జిల్లా కేంద్రమైంది. ఇక్కడ శాసనసభ్యురాలు ప్రతిపక్షమైనా చూడకుండా ఇక్కడ ఉన్నది మనబిడ్డలేనని వివక్ష చూపొద్దని చెప్పి నలుగురు మంత్రులను సీఎం కేసీఆర్ ములుగుకు పంపారు. ములుగు జిల్లా కేంద్రంగా మారిన తర్వాత గ్రామ పంచాయతీ ఉంటే బాగుండదని చెప్పి మొన్న శాసనసభ సమావేశాల్లో ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా చేశాం. జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీలు కుసునేందుకు.. ప్రజలు వచ్చే సమస్యలు పరిష్కరించుకునేందుకు మంచి సౌలత్‌లు ఉండాలి. అందుకే రూ.65కోట్లతో కలెక్టర్ కార్యాలయానికి నేడు లాంచనంగా శంకుస్థాపన చేసుకున్నాం అని కెటిఆర్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయానికి రూ.38.50కోట్లతో హోంమంత్రి, డీజీపీ చేతుల మీదుగా శంకుస్థాపన చేశాం. రూ.12కోట్లతో ఐదు మోడల్ పోలీస్‌స్టేషన్లకు శంకుస్థాపన, ఓ మోడల్ స్టేషన్‌కు ప్రారంభోత్సవం చేసుకున్నాం. బస్‌డిపో ఉండాలంటే రూ.10కోట్లతో శంకుస్థాపన చేశాం. రూ.4కోట్లతో సీసీరోడ్లు, మురికి కాలువలు, రూ.కోటితో వైకుంఠధామం, రూ.30లక్షల లైబ్రరి శంకుస్థాపన చేసుకున్నాం. ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉన్నా ప్రజలపై ప్రేమతో, అభిమానంతో మంత్రులను ఇక్కడికి పంపారు. 116 మంది దళితులకు రూ.2.39కోట్లు, ఎస్టీలకు రూ.1.45కోట్ల బ్యాంకు ద్వారా సబ్సిడీ అందించనున్నాం. 3వేల మంది యాదవులకు రూ.1.87లక్షల సబ్సిడీతో గొర్రెల పంపిణీ ప్రారంభించుకున్నాం.

33 మంది ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు ఇవ్వబోతున్నాం. 37 కుటుంబాలకు ఇంటి పట్టాలు, నాలుగు ఫిషరీ సొసైటీలకు రిజిస్ట్రేన్ పట్టాలు, 1181 మహిళా సంఘాలకు రూ.110కోట్ల విలువైన చెక్కులు, మూడు ట్రాక్టర్లను పంపిణీ చేస్తున్నాం. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లాలోనే 17వేల ఎకరాలకు పోడు భూముల పట్టాలు అందజేయనున్నాం'
అని కేటీఆర్ వివరించారు. కార్యక్రమంలో హోంమంత్రి మహ్మూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎంపి మాలోత్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళతో చూసిస్తేనే నమ్మకం కుదురుతుంది -అభివృద్ధి అర్థం అవుతుంది

**(మొదటి పేజీ తరువాయి)**
రామడుగు మండలం గాయత్రి భూగర్భ పంప్ హౌస్ ను చూపించినట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వీకర్ణన్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సాగు, త్రాగు నీటి కోసం చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులతో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా బుదవారం రామడుగు మండలం గాయత్రి భూగర్భ పంప్ హౌజ్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పంప్ హౌజ్ ను పరిశీలించడానికి అప్పటికే చేరుకున్న ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా ఇటువంటి ప్రాజెక్టు మరోకటి చూడలేమని, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ముందుచూపు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చారిత్రాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి పునుకోవడం జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సాగు గణనీయంగా పెరిగి దండగ అన్న వ్యవసాయం ఇప్పుడు భూమికి బరువయేంత పంటను పండించుకో గలుగుతున్నామని, అడుగంటిన భూగర్భజలాలు కూడా పెరిగిపోయాన్నారు. తెలంగాణలో గడిచిన ఐదేండ్లలో రాజీవ్ భీమా ఎత్తిపోతల పథకం, కోయిల్ సాగర్, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, భక్తరామదాసు ఎత్తిపోతల పథకం, శ్రీరామ్ సాగర్ రెండో దశం, మిడ్ మానేరు జలాశయం, గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజేక్టులో భాగంగా నిర్మించిన లక్ష్మీ బ్యారేజీ (మేడిగడ్డ), సరస్వతి బ్యారేజీ (అన్నారం) పార్వతి బ్యారేజి (సందిళ్ల), లక్ష్మీ, సరస్వతి, పార్వతి పంప్ హౌజ్లు మరియు 13.5 కిమి గ్రావిటి కాలువ, నంది, గాయత్రి భూగర్భ పంప్ హౌజ్ లు, కాళేశ్వరం లింగ్-2 వంటి ఎన్నో ప్రాజేక్టుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఒక్క ప్రాజెక్టు నిర్మాణంతో అడుగంటిన భూగర్భజాలలు ఉబికి వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, తహసీల్దార్ రాజకుమార్ పాల్గోన్నారు.

### అభినందనీయం : వినోద్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సందర్శించడం అభినందనీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కళ్ళతో చూస్తేనే రాష్ట్ర ప్రభుత్వ పని తీరు అర్థం అవుతుంది అని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ తరాల కోసం చేస్తున్న తపన తెలుస్తుందని వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల వివిధ ట్రేడ్ విద్యార్థులను ఆయా కాలేజీల యాజమాన్యాలు ప్రాజెక్టులకు తీసుకెళ్లి చూపించాలని వినోద్ కుమార్ సూచించారు.

# రెండేళ్లలో సంగమేశ్వర ఎత్తిపోతల పథకం పూర్తి

మొదటిపేజీ తరువాయి..
పడక వేసిన విత్తనాలు మెలకెత్తని పరిస్థితి ఉండేదని, సింగూర్ ప్రాజెక్ట్ కట్టి ఇక్కడి భూములు ముంచిన గత ప్రభుత్వం నీళ్ల మాత్రం ఇక్కడి ప్రజలకు




ఇవ్వలేదన్నారు. రెండేళ్లలో ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీళ్లిస్తామని, ఆ తర్వాత ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరం సస్యశ్యామలం అవుతుందన్నారు. రెండు పంటలు పండుతాయని, తెలంగాణ రావడం, కేసీఆర్ సీఎం కావడం వల్లే ఈ ప్రాజెక్టు వచ్చిందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి గడపకే తాగునీరు వస్తున్నాయని, ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ప్రతి పొలం వద్దకే సాగునీరు వస్తుందన్నారు. గతంలో ఈ ప్రాంతలో విద్యుత్ కోతలే ఉండేవని, బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలకు 24గంటల కరెంట్ ఇస్తోందన్నారు. సింగూర్ నీళ్లు ఇక్కడి ప్రజల సాగు, తాగు, పరిశ్రమల అవసరాలకే ఉపయోగపడేలా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని, సంగారెడ్డికి వైద్య కళాశాల ఇవ్వడంతో పాటు, జహీరాబాద్, నారాయణఖేడ్ ఆసుపత్రులను అభివృద్ధి చేశామన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ ఇచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మహిళలు ఆదరించాలన్నారు. 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా ఇవ్వడంతో పాటు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఆదరించాలన్నారు. జహీరాబాద్, ఆందోల్ వెనకబడ్డ ప్రాంతం కాదని, వెనుకబడేయబడిన ప్రాంతమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని కోనసీమగా మారుస్తామన్నారు. 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తొమ్మిదేళ్లలో జరిగిందన్నారు. ఇదిలా ఉండగా.. సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం రూ.2,653 కోట్లతో నిర్మిస్తున్నది. .19లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పథకానికి శ్రీకారం చుట్టింది. గోవిందాపూర్ నుంచి 660 మీటర్ల ఎత్తుకు గోదావరి జలాలు ఎత్తిపోయనున్నది. సంగమేశ్వర ద్వారా సంగారెడ్డి, ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలకు ప్రయోజనం చేకూరనున్నది. ఎత్తిపోతల పథకం కోసం ప్రభుత్వం కాళేశ్వరం నుంచి 12టీఎంసీలను కేటాయించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ అధ్వాన్నం

**మొదటిపేజీ తరువాయి..**
లక్ష్యంగా మార్చి 16న పీపుల్స్ మార్చ్ పాదయాత్రను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభించారు. బోథ్ నియోజకవర్గం, పిప్పిరి గ్రామం నుంచి 83 రోజుల్లో అచ్చంపేట వరకు 957 కిలోమీటర్లు అనేక గ్రామాలు, పట్టణాలు, 30నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకమై మాట్లాడాను. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మ గౌరవం కోసం కోరి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాము. కానీ వాటిని సాధించలేకపోయామన్న నిరాశ, నిస్పృహలతో ఉన్నామని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న పోలీస్ వ్యవస్థ గురించి ప్రతి గ్రామంలో ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చిన అంశాలు బాధ కలిగించాయి.

పోలీసుల నుంచి మమ్మల్ని కాపాడండి అంటూ ప్రజలు అడిగిన సంఘటనలు కోకొల్లలు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారులు పూర్తిగా ఎస్పి, డిఐజి, డిజిపి ఉన్నతాధికారులతో డీలింక్ అయ్యి అధికార పార్టీ ఎమ్మెల్యేల ఆదేశాలతో పనిచేసే ఉద్యోగులుగా మారిపోయారు. ఎస్ఐ, సిఐ, డిఎస్పి పోస్టింగ్ ల బదిలీలు, పదోన్నతులు అధికార పార్టీ శాసనసభ్యుల సిఫారసుల ప్రకారం జరుగుతుండటమే అందుకు కారణం. పోలీసులు ప్రజా ప్రతినిధుల ఇష్టాలపై ఆధారపడి ఉండటం వల్ల బ్యూరోక్రాట్ విధానంలో ఉన్నత అధికారుల ఆదేశాలను పాటించకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేల ఆదేశాలు అమలు చేయడమే ఉద్యోగ ధర్మంగా వారి పనితీరు మారింది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే, కేసు నమోదు చేయడం అనేది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిర్ణయం ఆదేశానుసారం జరుగుతోంది. ఈ విషయాన్ని ప్రశ్నిస్తే ప్రతిపక్ష, ప్రజా సంఘాలపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయడం నిత్య కృత్యంగా మారింది. పోలీసుల నుంచి కాపాడాలని వినతులు వస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీతనంగా ఉండకుండా, పనిచేయకుండా పక్కదారులు పడుతుంటే అప్పుడు ప్రజలు రాజ్యాంగేతర శక్తులని వెతుక్కునే పరిస్థితులు ఉత్పన్నం అవుతాయి. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు అధికారంలోకి వస్తుంటాయి, పోతుంటాయి. కానీ అధికార యంత్రాంగం మాత్రం చట్టానికి లోబడి ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలి. అలాంటి వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తే ప్రజాస్వామ్యం మనగడకే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పటికైనా తప్పులు తెలుసుకుని ప్రభుత్వం పోలీసుల విషయంలో జోక్యం చేసుకోకూడదు. వారిని చట్టబద్ధంగా పని చేసే స్వేచ్ఛ, అవకాశం కల్పించాలని సీఎం కేసీఆర్ కు రాసిన లేఖలో భట్టి విక్రమార్క ప్రస్తావించారు. అలా జరగకపోతే చరిత్ర మిమ్మల్ని క్షమించదని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డీజీపీ, రాష్ట్ర హోంశాఖ కార్యదర్శిలకు ఈ లేఖ కాపీని కాంగ్రెస్ నేత పంపించారు.

# కెసిఆర్ దక్షతతోనే జలాశయాలకు మహర్దశ

**మొదటిపేజీ తరువాయి..**
వ్యవసాయంపై నమ్మకం లేక బతుకు తెరువు కోసం వలసలు వెళ్లారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రతి గ్రామంలో చెరువులు జలకళను



సంతరించుకున్నాయని పేర్కొన్నారు. ధర్మపురిలోని చింతామణి చెరువును రూ.1.30 కోట్ల తో మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. రూ. 60.80 కోట్లతో అక్కంపల్లి ఎత్తిపోతల పథకం, 4.83 కోట్లతో దొంతపూర్ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన సాగునీటి పథకాల వివరాలను వెల్లడించారు. నియోజకవర్గంలో గతంలో లక్షా 26 వేల ఎకరాలకు సాగు నీటిని అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సాగునీరు రంగంలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మంత్రి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, అడిషనల్ కలెక్టర్ లత, జడ్పీటీసీలు బాదినేని రాజేందర్, బత్తిని అరుణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్,అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ దృష్టికి రేషన్ డీలర్ల సమస్య

**మొదటిపేజీ తరువాయి..**
అభినందించారు. పేదలతో పాటు అన్ని వర్గాలు ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ అనుకూల నిర్ణయాలు తీసుకుంటున్నారని మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. ఇందులో భాగంగా పేదల ఆకలిని తీర్చడమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ హామీతో సమ్మెను విరమించుకున్న రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులతో బుధవారం హైదరాబాద్ సచివాలయంలోని కార్యాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు. సమ్మెను విరమించుకున్నందుకు ముందుగా మంత్రి వారికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి స్పష్టమైన హామీతో అన్న జిల్లాల రేషన్ డీలర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, కమిషనర్ వి. అనిల్ కుమార్, చీఫ్ రేషనింగ్ ఆఫీసర్ బాలమాయాదేవి, ఇతర ఉన్నతాధికారులు, అన్ని జిల్లాల రేషన్ డీలర్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంఘాల నేతలు పాల్గొన్నారు.

# మరో 48 గంటల్లో కేరళను తాకనున్న నైరుతి

మొదటిపేజీ తరువాయి..
ఉందని తెలిపింది. ఏప్రిల్ నెల పూర్తిగా, మే నెల మొదటి వారంలో ఎండలు పెద్దగా లేకపోయినా తర్వాత క్రమంగా ఎండల తీవ్రత పెరిగింది. మే ఆఖరి వారం నుంచి ఇప్పటివరకు నిత్యం 40 డిగ్రీల కంటే పైనే పగటి ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. దాంతో పగటి వేళల్లో జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటేనే వణికిపోతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తొలకరి పలకరించనుందంటూ ఐఎండీ తీపి కబురు చెప్పింది. అరేబియా సముద్రంలో అల్పపీడనం కూడా తోడు కానుంది. ఇదిలావుంటే రాగల మూడు రోజుల్లో తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. గురువారం నుంచి శనివారం ఉదయం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు జిల్లాల్లో కురుస్తాయని వివరించింది. అలాగే గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో, శుక్రవారం జిల్లాల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని వివరించింది. ఇదిలా ఉండగా.. బుధవారం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో పలు చోట్ల మోస్తరు వర్షం కురిసింది.

# దేశంలో కర్నాటక తరహా ఫలితాలు

**మొదటిపేజీ తరువాయి..**
దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజల ఆలోచనా ధోరణి ఇదే తరహాలో కొనసాగితే రాబోయే ఎన్నికల్లో మార్పులు చోటుచేసుకుంటాయని బుధవారంనాడు ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. లోక్‌సభ ఎన్నికలు 2024లో జరగాల్సి ఉండగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సైతం వచ్చే ఏడాది ద్వితీయార్థంలో జరగాల్సి ఉన్నాయి. లోక్‌సభ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగే అవకాశాలపై పవార్‌ను మీడియా ప్రశ్నించగా, తమ పార్టీతో పాటు మిత్రపక్షంలోని చాలా మంది ఇదే అభిప్రాయంతో ఉన్నారని, అయితే తాను మాత్రం అలా జరుగుతుందని అనుకోవడం లేదని చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను, లోక్‌సభ ఎన్నికలతో కలిపి గందరగోళం సృష్టించాలని కేంద్రం అనుకోకపోవచ్చని అన్నారు. లోక్‌సభ ఎన్నికలపైనే వాళ్లు దృష్టి సారించే అవకాశాలుంటాయని చెప్పారు. రైతులకు ఆర్థిక సాయం విషయంలో తెలంగాణ మోడల్‌ను మహారాష్ట్రలో తీసుకువచ్చే అంశంపై అడిగినప్పుడు, తెలంగాణ మోడల్ ఏమిటో పరిశీలించాల్సి ఉంటుందన్నారు. అదీగాక, తెలంగాణ చిన్న రాష్ట్రమని, చిన్న రాష్ట్రంలో ఆర్థిక సాయం చేయవచ్చని, అయితే సేద్యానికి సంబధించి మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుందని అన్నారు. మహారాష్ట్రలో శాంతి భద్రతల పరిస్థితి, ఇటీవల కొన్ని హింసాత్మక ఘటనలు చేటుచేసుకోవడంపై పవార్‌ను ప్రశ్నించగా, రాష్ట్రంలోని చిన్న చిన్న అంశాలకు మతంరంగు పులుముతున్నారని, శాంతి భద్రతల విషయంలో పాలకులు బాధ్యాతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. అధికార పార్టీ, వారి మనుషులు రోడ్లపైకి వచ్చి రెండు వర్గాల మధ్య విభేదాలలణ సృష్టిస్తే అది ఎలాంటి మంచి సంకేతాలు ఇవ్వదని చెప్పారు. ఔరంగాబాద్‌లో ఏదో ఒక వ్యక్తి పోస్టర్‌ను కొందరు చూపిస్తే, పుణెలిలా హింస జరగాల్సిన అవసరం ఏముంది? కానీ అదే జరుగుతోందని ఆయన అన్నారు. ఇటీవల అహ్మద్ నగర్‌లో ఇలాంటివి చూశామని, ఈరోజు కొల్హాపూర్‌లో చూస్తున్నామని, చిన్న విషయానికి ఫోన్లలో మెసేజ్‌లు పంపడం, మతం రంగుపూయడం, రోడ్ల మీదకు రావడం మంచిది కాదని, అధికార పార్టీలు ఇలాంటి ఘటనలను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్రంలో మీకు ఇష్టమైన మంత్రి ఎవరని పవార్‌ను మీడియా ప్రశ్నించగా, కొందరు తమ పనేదే తాము చేసుకుంటూ వెళ్తారని, వివాదరహితంగా ఉంటారని అన్నారు. నితిన్ గడ్కరిని ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. ఆయన పార్టీ కోణంలోంచి ఆలోచించరని, ఎవరైనా ఒక సమస్యను ఆయన దగ్గరకు తీసుకువెళ్లే, ఆ వ్యక్తి ఎవరనేది కాకుండా ఆ అంశం ప్రాధాన్యత ఏమిటనే దానిపైనే గడ్కరి దృష్టి సారిస్తారని పవార్ ప్రశంసించారు. మహారాష్ట్రలో వ్యవసాయ సంబంధిత సమస్యలపై పవార్ ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి పండించే రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అన్నారు. పత్తిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అది జరక్కుంటే రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతారని, వారికి ఎన్‌సీపీ అండగా ఉంటుందని చెప్పారు.
ప్రభుత్వ దృక్పథం మాత్రం ఆశావహంగా లేదని పవార్ అన్నారు. కోటా నిర్ణయం జరగలేదని, మరోవైపు చక్కెర ధరలు తగ్గుతున్నాయని, ఈ లెక్కలన్నీ చూసుకుంటే రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూరేలా కనిపించడం లేదని అన్నారు

# కాళేశ్వరం జలానికి లక్ష జన హారతి

**మొదటిపేజీ తరువాయి..**
రాలేదని ఎద్దేవా చేశారు. ఎస్ఆర్ఎస్పీ ద్వారా కేవలం 6,000 క్యూసెక్కుల నీటిని 350 కిలోమీటర్ల దూరం పారించి నల్లగొండ ప్రజలకు అందించడం అసాధ్యమని అన్నారు. దీంతో ఈ ప్రాంత భూములు సస్యశ్యామలం అయ్యాయని వివరించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య మంత్రి జగదీశ్‌రెడ్డి కాలువల వెంట రైతులు, స్థానిక గ్రామస్థుల ఆధ్వర్యంలో సాగు నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా లక్ష మందితో కాలువల వెంట రైతులు వరుసలో నిలబడి పూజాది కార్యక్రమాలు జరపాలని పిలుపునిచ్చారు. అయితే లక్షా 16,022 మంది రైతులు, మహిళలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో వండర్




యాదవ్,మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కలెక్టర్ వెంకట్రావు, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశమంతటా సంచలనాలు సృష్టిస్తుండగా అదే కోవలో మరో అరుదైన గౌరవం సూర్యాపేట జిల్లాకు దక్కింది. బుధవారం కాళేశ్వరం జలానికి లక్ష జనహారతి నిర్వహించి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం వరుసగా 21 రోజుల పాటు ప్రభుత్వ పథకాలతో వేడుకలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా బుధవారం సాగునీటి దినోత్సవాన్ని రాష్ట్రమంతటా పండుగ వాతావరణంలో నిర్వహించింది. చెరువులు, కాలువలు, ప్రాజెక్టుల వద్ద రైతులతో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించింది. సూర్యాపేట జిల్లాలో రాష్ట్ర విద్యుత్ శాఖ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో సూర్యాపేట జిల్లా ఎక్కింది. జిల్లాలో ప్రభుత్వం లక్ష జనహారతి కార్యక్రమాన్ని ప్రకటించగానే వండర్ వరల్డ్ ఆఫ్ బుక్ సంస్థ ప్రతినిధులు , ఐడబ్ల్యూఎస్ఆర్ ఇండియా చీఫ్ డాక్టర్ బి.నరేందర్ గౌడ్, తెలంగాణ కో-ఆర్డినేటర్ ఏ గంగాధర్ మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు 7 మండలాల్లో పర్యటించారు. వారు కార్యక్రమ సరళిని పరిశీలించి అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఎవరూ చేయలేదని, లక్షలాది మంది రైతులు పంట కాలువల వెంట నిలబడి పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఇదే ప్రథమని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. సమస్యలు లేకుండా సాగునీటిని అందిస్తున్న ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ జలహారతిలో పాల్గొనడాన్ని సంస్థ ప్రతినిధులు మంత్రి జగదీశ్ రెడ్డిని అభినందిస్తూ మెడల్, ప్రశంసా పత్రాలను అందజేసి శాలువాతో సన్మానించారు.

# రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

### మద్దతు ధరలు పెంచుతూ ఆదేశాలు

**న్యూఢిల్లీ,జూన్7 (ప్రజా మంటలు):**
రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఖరీఫ్ సీజన్ లో పండిన పంటలకు మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెసర్లపై 10 శాతం కనీస మద్దతు ధర, వరిపై 7 శాతం పెంచింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యాలుగా మద్దతు ధరను పెంచామని కేంద్ర మంత్రి పియూశ్ గోయల్ తెలిపారు. ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ సిఫారసుల ఆధారంగా వివిధ పంటల కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తామని వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్ లో వరి కనీస మద్దతు ధరను క్వింటాల్ కు రూ. 143 పెంచారు. తాజా పెంపుతో క్వింటాల్ వరి ధర రూ. 2,183 కు చేరుకుంది. గతేడాది ఇది రూ. 2,040 గా ఉంది. అలాగే, ఏ గ్రేడ్ వెరైటీ వరి ఎంఎస్పీని క్వింటాల్ కు రూ. 163 పెంచారు. దాంతో ఏ గ్రేడ్ వరి ధర క్వింటాల్ కు ఎంఎస్పీ ధర రూ. 2,203 కి చేరింది. గతేడాది ఇది రూ. 2060 గా ఉంది. ఇక పెసర్ల పంటకు అత్యధికంగా కనీస మద్దతు ధరను పెంచారు. తాజా పెంపుతో పెసర క్వింటాల్ కనీస మద్దతు ధర రూ. 8,558 కి చేరింది. గతేడాది ఖరీఫ్ సీజన్ లో ఇది రూ. 7,755 గా ఉంది.



## సాగునీటి దినోత్సవ
# నియోజకవర్గ స్థాయి వేడుకలు

**జగిత్యాల జూన్ 07 (ప్రజామంటలు):** పట్టణ పొన్నాల గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా సాగునీటి దినోత్సవ నియోజకవర్గ స్థాయి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషా, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, ఆర్‌డిఓ మాధురి, కేడిసిసి జిల్లా మెంబర్ రామ్ చందర్ రావు, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, ఎస్ఈ జి. అశోక్, డిసిఈ రమేష్, ఈఈ ఏహెచ్ ఖాన్, డిఈ లు, ఏఈ లు, రైతులు, నాయకులు తదితరులు



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న మత్స్యశాఖ జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ఫిష్ ఫెస్టివల్ చేపల ఆహార పండుగ పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న జిల్లా ఫిషరీస్ అధికారి దామోదర్, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, హెచ్‌సిఏ జిల్లా మెంబర్ దావ సురేష్, నాయకులు వంశీ బాబు, సంగెం రమేష్, దామోదర్.

# చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి
### ఎస్పీకి డిడిఎన్ అర్చుకుల ఫిర్యాదు

**కోరుట్ల టౌన్, జూన్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అర్చకులకు ఇచ్చే గౌరవ భృతి 6,000 నుండి 10,000 పెంచినందుకు ఆనందంగా ఉందని కానీ సిరిసిల్ల జిల్లాకు చెందిన



డిడిఎన్ అర్చకులు వేగ్గళం సంతోష్ శాస్త్రి చేసిన వ్యాఖ్యలు ఇబ్బంది కరంగా ఉన్నాయని. ఆయన డిడిఎన్ కు సంబదించిన కొంతమంది పెద్దలను కించపరుస్తూ సామాజిక మాద్యమాలలో పోస్టులు పెట్టడం సమంజసం కాదని ఇది 5000 వేల మంది అర్చకుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని కావున అతనిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని తమ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో డిడిఎన్ ఆర్థిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఏటూరి ఆంజనేయ చార్య, అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి, జిల్లా అధ్యక్షులు నాగరాజు మహేంద్ర చారీ, అల్వాల ఆత్మారాం, ఫణీంద్ర శర్మ, చింత సునీల్ మరియు అర్చకులు పాల్గొన్నారు.

# నీటి పారుదల శాఖ దినోత్సవం
### నీటి పారుదల రంగంలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం
### ఎమెల్యే కె. విద్యాసాగర్ రావు

**కోరుట్ల టౌన్ జూన్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు సాగునీటి ప్రగతి కార్యక్రమం కోరుట్ల పట్టణంలోని కావేరీ గార్డెన్స్ లో నీటిపారుదల శాఖ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సాగు, తాగు నీరు, వ్యవసాయం మరియు విద్యుత్ రంగాలపై గడిచిన 9 సంవత్సరాలలో అత్యధికంగా ఖర్చు చేసారు అని తెలిపారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా కొనసాగిస్తూ, అభివృద్ధిని





కూడా ఎక్కడ ఆపకుండా రాష్ట్రాన్ని ముందుకు సాగిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశానికి అన్నం పెడుతుందని అలాగే మిషన్ భగీరతతో ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా భూములకు నీరు అందించిన ఘనత కెసిఆర్ హయాంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మకరంద్, ఆర్డీవో వినోదకుమార్, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, మున్సిపల్ కమీషనర్ ఆయాజ్, చీటీ వెంకట్రావ్, తోట నారాయణ మరియు నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజన్లు, పెన్షనర్లకు
# ప్రభుత్వం భరోసా
### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జూన్ 07 (ప్రజామంటలు):** సీనియర్ సిటీ జన్స్ పెన్షనర్స్‌కు తెలంగాణ సర్కారు భరోసా కల్పిస్తున్నదని,కేంద్రం రూపొందించిన తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని కేంద్రమే పట్టించు కోలేదని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బంది సిటీజన్స్ కు మరింత భరోసా కల్పించేందుకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం -2007 ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని పలు కీలక ప్రయోజన సవరణలు చేశారని కొనియాడారు. జిల్లా కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల చొరవతో రూ. కోటి తో వృద్ధాశ్రమ నిర్మాణం పనులు కొనసాగుతున్నట్లు, ఉద్యోగులు, పెన్షనర్స్, జర్నలిస్టులకు నగదు రహిత



చర్యలు అమలు చేసి అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసి యేషన్, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ల జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ భవన నిర్మాణం కోసం స్థలం నిధులను,అలాగే తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కు ప్రభుత్వం కేటాయించిన భవనం శిథిలావస్థకు చేరినందున అట్టి భవన మరమ్మతులు,తదితర సౌకర్యాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంటనే స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. అనంతరం సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ.... సీనియర్ వైద్యసేవల కోసం జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రయత్నం చేస్తుండడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్స్, సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్, జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి వెలముల ప్రకాష్, ఆర్గనై జింగ్ కార్యదర్శి పి. ఆశోక్ రావు, మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ, సంయుక్త కార్యదర్శి విజయ లక్ష్మి, సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ నాయకులు మానాల కిషన్, భీమయ్య, రాజేశ్వర్, యూసుఫ్, ఎక్బాల్, కొయ్యడ సత్యనారాయణ, శివానందం, రాజ్ మోహన్, బుచ్చిరెడ్డి, మురళీధర్, వేణుగోపాల్ రావు, కమలాకర్, సింగం గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి

**జగిత్యాల జూన్ 07 (ప్రజామంటలు):** అంగన్వాడీల ద్వారా తల్లి, బిడ్డలకు అందించే సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు



వినియోగించుకోవాలని జగిత్యాల రూరల్ సుపర్వైజర్ లావణ్య అన్నారు. జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో సామూహిక సీమం తాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ లావణ్య మాట్లా డుతూ... పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి, బిడ్డ పూర్తి ఆరోగ్యంగా ఉంటారన్నారు. గర్భిణిగా ఉన్నప్పటి నుంచే పోషకాహారం తీసుకోవాలని, తద్వారా పుట్టబోయే బిడ్డకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదించిన వారవుతారని అన్నారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించడంతో పాటుగా, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో, ఇంటి ఆవరణలో అందరూ న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ ఫ్రూట్స్ తినాలని, తల్లులు, పిల్లల పోషణ స్థితి గురించి ఎప్పటికిప్పుడు తెలుసుకోవాలని వివరించారు. ఒక మహిళ గర్భం దాల్చినప్పటి నుండి పుట్టిన బిడ్డకు రెండు సంవత్సరాల నిండే వరకు కూడా చాలా కీలకమైన దశ అని, ఈ దశలోనే ఎక్కువగా మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గర్భిణీ జీవితంలో మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లె సత్యమ్మ గంగారామ్, ఉప సర్పంచ్ రామ్మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజా రెడ్డి, అంగన్వాడి టీచర్లు సంకోజి పద్మరాణి, జమున, శైలజ, ఆశా కార్యకర్తలు సత్యవాణి, హేమలత, రేవతి, వివోలు లత, కరుణ, గర్భిణీలు, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తలసేమియా సొసైటీని సందర్శించిన
# ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్

**హైదరాబాద్ జూన్ 07 (ప్రజామంటలు):** ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్, జనాబ్ డాక్టర్. ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి, శివరాంపల్లి లోని తలసేమియా సికిల్ సెల్ సొసైటీని సందర్శించారు. ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్, చీఫ్ ప్యాట్రన్ నరేష్ రాఠీ, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి




రత్నావళి, సెక్రటరీ %డ% సిఇఒ డాక్టర్ సుమన్ జైన్ - టిఎస్‌సిఎస్, శ్రీ అశోక్ జీ గిల్డా, వ్యాపారవేత్త %డ% సామాజిక కార్యకర్తతో పాటు సొసైటీ వర్కింగ్ స్టాఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తలసేమియా మరియు సికిల్ సెల్ వ్యాధికి సంబంధించి సంస్థ చేస్తున్న ప్రయత్నాలకు తన మద్దతును తెలియజేయడం మరియు బాధిత వ్యక్తులు వారి కుటుంబాలకు తన సంఘీభావాన్ని డా. ఇలియాసి వ్యక్తం చేశాడు. తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ యొక్క అంకితమైన పనికి తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి రోగులు మరియు వారి కుటుంబాలకు మరింత అవగాహన మరియు మద్దతు అవసరమని నొక్కి చెప్పారు. తెలంగాణ మరియు భారతదేశాన్ని తలసేమియా రహితంగా మార్చడానికి వారు ప్రయత్నిస్తున్న కారణానికి సాధ్యమైన సహాయం చేయాలనుకుంటున్నాను. అందరికీ హెచ్ బి ఏ 2 పరీక్షను తప్పనిసరి చేయడంలో నా పూర్తి సహాయాన్ని అందించాలనుకుంటున్నాను" నేను హెచ్ బి ఏ 2 పరీక్షను తప్పనిసరి చేయడంలో నా పూర్తి సహాయాన్ని అందించాల నుకుంటున్నాని చెప్పాడు.

కార్యక్రమంలో డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ కేంద్రాన్ని సందర్శించినందుకు, సమాజం యొక్క ప్రయత్నాలను అభినందిస్తున్నందుకు డాక్టర్ ఇలియాసికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర స్థాయిలో హెచ్‌బీఏ 2 పరీక్ష బిల్లును తప్పనిసరి చేసేందుకు డాక్టర్ ఇల్యాసి అందిస్తున్న మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.




జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డా. విజయ్, హాస్పిటల్ సిబ్బంది



## బిజెపి ఎం.పీ. బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను
# వెంటనే శిక్షించాలి
### ఆశా యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**చిగురుమామిడి జూన్ 07 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ఆశా యూనియన్ ఆధ్వర్యంలో సబ్ సెంటర్ ఎదుట ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెల్ల శ్రీలత మాట్లాడుతూ.... మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ భారత రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను తక్షణమే పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని రెజ్లర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, బిజెపి నిర్లక్ష్య వైఖరి నశించాలని డిమాండ్ చేశారు. ప్రతి మహిళ పోరాటం చెయ్యాలని కోరారు. బ్రిజ్ భూషణ శరణ్ సింగ్ అరెస్ట్ చేసే వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు కమల, నాగరాణి, లక్ష్మీ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసన

**జగిత్యాల జూన్ 07 (ప్రజామంటలు):** పట్టణంలోని జండా మహలా అంగన్వాడి కేంద్రంలో బుధవారం సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ సూపర్వైజర్ రాణి మాట్లాడుతూ.... పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లి పాలు తప్ప ఎలాంటి ఆహారం ఇవ్వకూడదని తెలిపారు. ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారాన్ని ప్రారంభించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సౌజన్య, తల్లులు పాల్గొన్నారు.

## సారీ ఫంక్షన్‌లో పాల్గొన్న
## మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**జనగామ, జూన్ 07 (ప్రజామంటలు):** జనగామ పట్టణ 9వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల చందర్ కుమార్తె సారీ ఫంక్షన్ కార్యక్రమానికి విచ్చేసి అక్షింతలతో ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



ప్రతాప్ రెడ్డి. చారుబుడ్ల దయాకర్ రెడ్డి చేర్యాల మాజీ జడ్ పి టిసి కొమ్ము నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బానుక శివ రాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, మోటే శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, బోట్ల నర్సింగరావు, పిట్టల సతీష్, అలింపురం ఎంపీ టీసీ యండి మసూద్, బచ్చన్నపేట మండలం వైస్ ప్రెసిడెంట్ జ్యోతి భాస్కర్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, జనగామ ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గజే అనిల్ ముదిరాజ్, కడారు ప్రవీణ్, యండి ముజ్జు, మచ్చ ప్రవీణ్, ఎదునూరి యాదగిరి, సుంకరి శేఖర్, పిడుగు రమేష్, బక్క ప్రవర్దన్, గాజుల రాజు పాల్గొన్నారు.

## మద్యం త్రాగి వాహనం నడిపితే ఇక జైలుకే

**ఇబ్రహీంపట్నం జూన్ 07 (ప్రజామంటలు):** గౌరవ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ మెటపల్లి న్యాయమూర్తి అరుణ్ కుమార్ నారం డ్రింక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 4 గురిని బుధవారం జైల్ కు పంపడం జరిగింది. ఇబ్రహీంపట్నం కు చెందిన తోపారపు భూమేష్, కోమటికొండపూర్ కు చెందిన రామగిరి సంతోష్. వర్షకొండ కు చెందిన ఆవుల రంజిత్, ముగ్గురికి 3 రోజుల జైల్ శిక్ష మరియు ఇబ్రహీంపట్నం కు చెందిన



పతిరెడ్డి రాజారెడ్డి కి 5 రోజుల జైల్ శిక్ష విధించడం జరిగింది. మద్యం తాగి బండి నడుపుతే వారికే కాకుండా రోడ్డు పైన నడిచే ఇతర ప్రజలకు మరియు వాహనదారులకు వీరు ప్రమాదం కలిగించే అవకాశం ఉంది. భారత అత్యున్నత న్యాయస్థానం గతంలో వీరిని సూసైడ్ బాంబర్ గా కూడా పేర్కొనడం జరిగింది. వీరే కాకుండా మిగతా 82 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 82,000 జరిమానా విధించడం జరిగింది. అంతేగాకుండా 12 మంది బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన 12 మందికి ఒక్కొక్కరికి 1000 చొప్పున 12,000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. బహిరంగ ప్రదేశాలు మద్యం సేవించిన, మద్యం సేవించి వాహనం నడిపిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఎస్సై ఆర్. ఉమాసాగర్ తెలిపారు.

# ప్రజా సమస్యలపై బిజెపి మేధోమథనం చేయాలి!

కర్ణాటక ఓటమి తర్వాత బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించారు. కానీ అలాంటి సూచనలు లేదా ఆనవాళ్లు ఎక్కడా కానరావడం లేదు. రానున్న కొన్ని నెలల్లో జరగబోయే పలు రాష్ట్రాల ఎన్నికలు, వచ్చే ఏడు జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి బిజెపి మేధోమథనం చేయబోతోంది. అయితే ఈ మేథోమథనంలో కేవలం ఎన్నికల్లో గెలవడమనే రాజకీయ జూదానికి సంబంధించి మాత్రమే చర్చ జరుగు తందని వేరుగా చెప్పనక్కర్లేదు. తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌లో గెలవడం మాత్రమే వారి టార్గెట్. అందుకు మాత్రమే వ్యూహాలు పన్నుతారు. కానీ మంచి చేసి ప్రజల మనసలు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన ఎక్కడా కానరావడం లేదు. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో లేకుండా పోయాయి. ఇలా ఎంతకాలం చేసినా ఇక ప్రజలు నమ్మని పరిస్థితి ఒకటి వస్తుందని బిజెపి అగ్ర నాయకత్వం గుర్తించడం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కాకుండా ఎలాంటి చర్చలు చేసినా, మేథోమథనం చేసినా ప్రజలు పట్టించుకోరని కర్నాటక ఫలితాలు రుజువు చేశాయి. అయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షాలు ఈ పరిణామాలను గుర్తించడం లేదు. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మానేసి ..అధికారం నిలుపుకోవడం ఎలా అన్న దానిపై కసరత్తులు చేస్తున్నది. దీనినే నేలవిడిచి సాము చేయడం అంటారు. ఇలా ఎంతకాలం చేసినా ఇక బిజెపిని నమ్మరు. రానున్న ఎన్నికల్లో బిజెపి క్లీన్ స్వీప్ చేయాలంటే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. వీటిపైనే మేథోమథనం చేయాలి. నిజానికి ఇప్పటికే బిజెపి అంటే నమ్మదగిన పార్టీ కాదన్న భావనలో ప్రజలు ఉన్నారు. కర్నాటకలో ఓటమి తరవాత ఇద్దరు అగ్రనేతలు అయిన మోడీ, షా లు సైలెంట్ అయ్యారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికలపై ఇప్పుడు మళ్లీ ఫోకస్ పెట్టబోతున్నారు. మరీ ముఖ్యంగా తెలంగాణపై దృష్టి సారిస్తున్నారు. అయితే దృష్టి అంటే కేవలం అధికార బిఆర్ఎస్‌ను, కెసిఆర్‌ను, ఎపిలో



అయితే వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఇటు కర్ణాటక గెలుపును కాంగ్రెస్ క్యాష్ చేసుకుంటోంది. తెలంగాణలో పక్కాగా గెలుస్తామని హస్తం నేతలు ధీమాగా ఉన్నారు. ఈ విషయాన్ని జనంలోకి గట్టిగానే తీసుకెళ్తున్నారు. పరిస్థితులు, పరిణామాలు కూడా మెల్లగా వారికి అనుకూలంగా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. రాష్ట్ర నాయకత్వం కూడా దీన్ని ఆశించింది. కానీ, ఇప్పటిదాకా అలాంటి సంకేతాలేవీ కనిపిం చడం లేదు. ఓవైపు ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. అందుకే మరోమారు అగ్ర నేతలు వరుస పర్యటనల షెడ్యూలు పెట్టుకున్నారని అంటున్నారు. మోడీ 9 ఏండ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరించేందుకు 'మహాజన్ సంపర్క్ యాత్ర'లను ఎన్నికల శంఖారావ సభలుగా మార్చుకొనేందుకు బిజెపి రెడీ అవుతోంది. ఈ నెలలో నిర్వహించే సభల్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొంటారని సమాచారం.ఖమ్మంలో 15న జరిగే బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించనున్నారు. అలాగే 25న నాగర్‌కర్నూలులో జరిగే బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొననున్నారు. ప్రధాని మోడీ కూడా తెలంగాణకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతానికైతే షా, నడ్డా టూర్లు ఖరారు అయ్యాయి. మోడీ పర్యటనపైనా త్వరలో స్పష్టత రానుంది. ఇలా వరుసబెట్టి అగ్ర నేతలు వస్తుండడంతో కమలం క్యాడర్ లో జోష్ రావచ్చేమో కానీ..ప్రజల్లో మాత్రం ఆసక్తి రాదు. కర్ణాటకలో జరిగిన దెబ్బను గుర్తించడం లేదు. దానిని కర్నాటకలోనే వదిలేశారని అర్థం అవుతోంది. కేవలం తిట్ల దండకంతో బీఆర్ఎస్‌ను మూడోసారి గెలవనివ్వమని బీజేపీ శపథం చేసింది. గులాబీ పార్టీకి ప్రత్యామ్నాయం తామే అని ప్రచారం చేసుకుంటోంది. కాంగ్రెస్ లెక్కలోకే లేదని తేల్చేసింది. వచ్చే ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడి స్తామని ధీమాగా చెబుతూ వచ్చింది. కానీ, కర్ణాటక ఎన్నికల తర్వాత సీన్ మారిపోయింది. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. బీజేపీలో కేసీఆర్ కోవర్టులు ఉన్నారని సొంత పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు.ఇక మరో ముఖ్య విషయమేమంటే,కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీలో చేరికలు తగ్గిపోయాయి.

ఎవరు కూడా బిజెపిలో చేరేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. పొంగులేటి, జూపల్లితో సంప్రదింపులు జరిపినా.. వారు ఎటూ తేల్చడం లేదు. పైగా, కాంగ్రెస్ లో చేరికకు సిద్ధం అయ్యారని వార్తలు వస్తున్నాయి. బీజేపీకి బూస్టప్ ఇచ్చే నేతలెవరు అటు వైపు చూడడం లేదు. పైగా ఉన్న కీలక నేతలే బయటకు వెళ్తారనే ప్రచారం సాగుతోంది. మరోవైపు పార్టీ నేతల మధ్య సమన్వయ లోపం,ఎవరికి వారే తమ ఇష్టానుసార వ్యాఖ్యల వల్ల నష్టం కలుగుతోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతు న్నాయి. ఈ గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ దిద్దుబాటు చర్యలకు దిగుతుందని అంతా ఆశించినా అలాంటి జాడ కానరావడం లేదు.

ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. అప్పుడే నమ్ముతారని గుర్తించాలి. లేకుంటే రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కూడా ఫలితాలు కర్నాటక తరహాలోనే ఉంటాయని గుర్తించాలి.

# తెలుగు భాషామ తల్లికి దేవులపల్లి ఎనలేని సేవలు

### జూన్ 8... దేవులపల్లి రామానుజ రావు వర్ధర్

తెలంగాణ ప్రాంతంలో తెలుగు భాష తెరమరుగు అవుతున్న సమయంలో, తెలుగు భాషను కాపాడిన స్వభాషాభిమానులలో దేవులపల్లి రామానుజరావు ఒకరు. జీవిత మంతా సాహితీ సేవకు



అంకితం చేసిన గొప్ప వ్యక్తి రామానుజరావు. విద్యార్థి దశ నుండే మాతృభాషపై మమకారం పెంచుకుని, తెలుగు భాషా వికాసానికి, ఔన్నత్యానికి పాటుపడిన ఒక గొప్ప సాహిత్యాభిమాని. నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచిన వారిలో రామానుజరావు ఒకరు. 1943లో స్థాపించిన ఆంధ్ర సారస్వత పరిషత్, 1956లో ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి వంటి అగ్రగామి సంస్థల స్థాపనకు ఎంతో కృషి చేసి, జీవిత కాలమంతా సారస్వత పరిషత్ ఉపాధ్యక్షుడుగా, అధ్యక్షుడుగా ఉన్నారు. సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంత రావు, బూర్గుల రామకృష్ణరావు. స్వామి రామానంద తీర్థ వంటి పెద్దలతో తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసారు.

దేవులపల్లి రామానుజరావు వరంగల్ జిల్లా బొల్లికుంటలో 1917 ఆగస్టు 25న కలిగిన కుటుంబంలో జన్మించారు. డిగ్రీలో చేరేదాకా వరంగల్లులో, తర్వాత నిజాం కళాశాలలో, మధ్యలో కొంత విరామం తర్వాత నాగపూర్‌లో న్యాయశాస్త్రం అభ్యసించారు. ఉద్యోగం కోసం వెదకక, రాజకీయ, సాహిత్య రంగాల్లో కృషి చేశారు. సాహిత్య రంగంతోపాటు విద్యారంగం, గ్రంథాలయోద్యమం, విశ్వ విద్యాలయం, పత్రికా రచన, రాజకీయాలు, సహకారోద్యమం, ఆంధ్ర మహాసభ కార్యకలాపాలు, విశాలాంధ్రోద్యమం, రాజ్యసభ సభ్యత్వం– ఇలా తెలుగు వారి జీవితానికి సంబంధించిన సకల రంగాల్లోనూ ఆయన పాత్ర ఉంది.౦1943 మే 23న ఏర్పడిన ఆంధ్ర సారస్వత పరిషత్తుతో ఆయనకు మొదటి నుంచి సంబంధం ఉంది. 1944లో ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యవర్గ సభ్యుడిగా మొదలై, 1947లో కార్యదర్శి అయి, 1952లో తొలిసారి అధ్యక్షుడై మధ్యలో కొంత విరామం తప్ప జీవితం చాలించే దాకా ఆ సంస్థకు అధ్యక్షులుగా ఉన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు తెలుగులో ప్రవేశ, విశారద లాంటి పరీక్షలు నిర్వహించింది. తెలుగు మాధ్యమంలో పాఠశాలలు ప్రారంభమైన తర్వాత తెలుగు అధ్యాపకుల కొరత తీర్చింది ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారే. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని ప్రాథమికోపాధ్యాయులు గానూ, విశారద పరీక్ష పూర్తి చేసిన వారిని ఉన్నత పాఠశాల అధ్యాపకులుగా నియమించేవారు. ఈ పరీక్షలు తెలంగాణలోనే కాక, తెలుగు మాట్లాడే ప్రాంతాలన్నింటిలో... బెంగళూరు, మైసూరు, హోసూరు, బొంబాయి, షోలాపూర్ వంటి అనేక ప్రాంతాల్లో నిర్వహించేవారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి పండిత శిక్షణను కూడా రామానుజరావు సారథ్యంలోని సారస్వత పరిషత్తే చేపట్టింది. అక్షరాస్యతా ప్రచారం, వయోజన విద్య కూడా పరిషత్తు కార్యక్రమాల్లో భాగం. 1953లో అలంపురంలో జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సప్తమ వార్షిక సభల నిర్వహణ బాధ్యతను తలకెత్తుకున్నదీ ఆయనే.అప్పటి ఉపరాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ సభలను ప్రారంభించడమే కాక రెండు రోజులూ వాటికి హాజరయ్యారు.

ఆ సభల్లోనే తెలంగాణ రచయితల సంఘం దాశరథి అధ్యక్షులుగా, సి.నారాయణరెడ్డి కార్యదర్శిగా, శ్రీశ్రీ గౌరవాధ్యక్షుడిగా ఏర్పాటైంది.

కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, అధ్యక్షుడిగా 1957 నుంచి 1985 దాకా ఆయన జీవితంలో చాలా భాగం సాహిత్య అకాడమీతో ముడిపడింది. సాహిత్య అకాడమీ కార్యభారం మోసింది రామానుజరావే. అకాడమీ వృత్తి పదకోశాలు ప్రచురించడం, ప్రాచీన గ్రంథాలు ప్రచురించి చౌకగా అందుబాటు లోకి తేవడమూ ఆయన చలవే. సాహిత్య అకాడమీ నిర్వహణలో గానీ, సారస్వత పరిషత్తును నడపటంలో గాని రామానుజరావు తానే ఒక వ్యవస్థగా మారారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రచురించినన్ని గ్రంథాలు దేశంలో మరే సాహిత్య అకాడమీ వెలువరించలేదు.

ఉస్మానియా యూనివర్సిటీతో రామానుజరావుకు అమితమైన సంబంధం ఉంది. 1953 నుంచి 1976 దాకా సెనేట్, సిండికేట్ సభ్యుడిగా ఉన్నారు. 1972, 1973, 1975లో మూడుసార్లు తాత్కాలిక ఉపకులపతిగా వ్యవహరించారు. 1960 నుంచి 1962 దాకా రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. నాడు తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఒకే ఒక విశ్వ విద్యాలయం ఉస్మానియా. తెలుగు భాషకు ద్రోహం చేస్తూ, ఉర్దూను కృత్రిమత్వానికి గురిచేస్తూ కొందరు స్వార్థ పరులు ఉస్మానియాను హిందీ యూనివర్సిటీగా మార్చి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలని ప్రయత్నాలు చేశారు. ఉన్న ఒక్క విశ్వవిద్యాలయమూ పోయే పరిస్థితి ఎదురైనప్పుడు పౌర సంఘాన్ని ఏర్పాటు చేసి పోరాడి ఉస్మానియాను తెలుగువారికి దక్కించడంలో రామానుజరావు అద్వితీయ కృషి చేశారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో మొట్టమొదటి ప్రపంచ తెలుగు మహాసభలు, అఖిల భారత తెలుగు మహాసభలు అతి వైభవంగా జరిగాయి. ఈ సభం రూపకల్పనలో రామానుజరావు పాత్ర ప్రమేయం, ప్రాతినిధ్యం ప్రముఖం. 1974, జనవరిలో రవీంద్రభారతిలో జరిగిన రామానుజరావు స్మారకోమాసంలో నాటి భారత ప్రధాని పి.వి. తమ ప్రసంగంలో వారిద్దరూ కలిసి నాగపూర్లో న్యాయశాస్త్రాన్ని చదువుకున్న రోజులను గుర్తుచేసు కోవడం విశేషం. సాహిత్య సేవే జీవిత పరమావధిగా, కనీసం సొంత ఇల్లు కూడా సమ కూర్చు కోవడంపై దృష్టి నిలపక, ఆంధ్ర సారస్వత పరిషత్తుకు మాత్రం వందల కోట్ల రూపాయల ఆస్తులను సమకూర్చి పెట్టిన రామానుజరావు 1993, జూన్ 8న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. తెలుగు ప్రజల హృదయాలపై చెరగని ముద్ర వేసి పోయారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## చందనం

ఇంటిదొంగలు డా.గంగిశెట్టి శివకుమార్.

ఒకసారి రామాపురంలో దొంగలబెడద ఎక్కువయింది.గ్రామాధికారి ఎన్ని ముందస్తు చర్యలు తీసుకున్నా దొంగలు దొరకలేదు.దొంగతనాలూ ఆగలేదు.గ్రామస్తులందరూ తీవ్ర ఆందోళనలో పడిపోయారు.

చిల్లరకొట్టు చెన్నయ్యకయితే అందోళనకంతే లేదు.ఆయన గ్రామమంతా తిరుగుతూ కనిపించిన వారి తో "ఏమిటి ఇలాజరుగుతోంది?ముప్పయిఏళ్ళుగా విశ్రాంతి లేకుండా వ్యాపారం చేసి జాగ్రత్తగా లక్షవరహాలు దాచిపెట్టాను.పై ఏడాది పాత యిల్లు తీసి కొత్తయిల్లుకట్టాలనుకున్నాను.

అమ్మాయి పెళ్ళీ చేయాలనుకున్నాను.ఇంతలో ఈ దొంగలెక్కడ దాపురించారో నా ప్రాణానికి? నేనా బలహీనుడ్ని. దొంగలు వస్తే ఎదుర్కోలేను.ఏమి చేయాలో పాలుపోవటంలేదు."అంటూ చెప్పుకుంటూ తిరగసాగాడు. దొంగలభయంతో చెన్నయ్యకుమతి భ్రమించిందేమోనని



అందరూ అనుకున్నారు. కొందరు చెన్నయ్యకు ధైర్యం చెప్పారు.కొందరు రాత్రి పూట మీ యింటి దగ్గర మేం గస్తీ తిరుగుతామని భరోసా యిచ్చారు. అయినా చెన్నయ్య బెంగమానలేదు.అందరితో తన బాధ చెప్పడమూ మానలేదు.

ఆనోటా యానోటా చెన్నయ్యవద్ద పెద్ద మొత్తం దాచబడివున్నట్లు దొంగల చెవికి చేరింది. ఈదెబ్బతో దరిద్రం తీరిపోతుందనుకుని వారు ఆ ధనం దోచడానికి తిరుగులేని పథకం ఒకటి ఆలోచించి ఆచరణలో పెట్టారు.

ఒకరోజు అర్థరాత్రి ఆ ఇద్దరు దొంగలు పట్టుకుంటే జారిపోవడానికి ఒంటినిండా నూనెపూసుకుని, ఇనుప బీరువా తెరవడానికి రకరకాల నకిలీ తాళాలను తీసుకుని చెన్నయ్య ఇంటి వెనకవైపుకు చేరారు. ఎండాకాలం గనక ఇంట్లోవారందరూ ఇంటి ముందు ఖాళీస్థలంలో నులక మంచాలు వేసుకుని పడుకునివున్నారు. దొంగలపని రొట్టె విరిగి నేతిలో పడ్డట్టయింది. ఇంటిగోడకు కన్నంవేసి లోపలికి ప్రవేశించారు. మెల్లిగా బీరువాదగ్గరకు చేరి తాళం తీయడానికి ప్రయత్నం మొదలుపెట్టారు.

ఎక్కడనుంచి వచ్చారో నలుగురు బలిష్టులు చీకటిగది మూలలనుంచి వెనకన్నే వచ్చి బీరువా దగ్గర కూర్చున్న దొంగలిద్దర్నీ పెడరెక్కలు విరిచి కట్టారు. ఉదయాన్నే గ్రామాధికారి ముందు ప్రవేశపెట్టారు.

దొంగల్ని చూడగానే గ్రామాధికారి వారిని గుర్తుపట్టారు. వారిద్దరూ ఆ వూరివారే! 'కష్టపడి సంపాదించి బతకడానికి బుద్ధిపుట్టక నీచమైన దొంగతనానికి పాల్పడ్డారా?' అంటూ వాళ్ళను మందలించి కఠినశిక్ష విధించాడు.

అంతకు ముందువారు దొంగిలించిన సొత్తును రాబట్టి దానికి సంబంధించిన వారికి ఇచ్చేశాడు. తరవాత ఆయన గ్రామస్థులవైపుతిరిగి,"మన చెన్నయ్య ముందుగానే దొంగలు మన వూరి వారయివుంటారని వూహించాడు. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడన్నట్లు తయారయింది మనపరిస్థితి. ఆ స్థితిలో అతను దానికి తగ్గట్టే పథకం ఆలోచించి అమలు పరిచాడు. నావద్దకు వచ్చి నలుగురు ధృఢకాయుల్నికోరాడు. వారి సహాయంతో ఉపాయంగా దొంగల్ని పట్టించాడు. అంతకుముందు తాను వూరంతా తిరుగుతూ తన వద్దవున్న ధనం దొంగలు దోచేస్తారేమోనని భయపడుతున్నట్లు బాగా నటించాడు. తన యుక్తితో దొంగల్ని పట్టించాడు. గ్రామస్థుల తరపున చెన్నయ్యకు కృతజ్ఞతలు చెపుతున్నాను"అన్నాడు గ్రామాధికారి. సరుకులను ఆశకుపోక సరసమైనధరలకు గ్రామస్థులకు అందించే మంచిమనసుగల చెన్నయ్య దొంగల బెడదను కూడ తన యుక్తితో పరిష్కరించినందుకు గ్రామస్థులందరూ మెచ్చుకుని అతన్ని ఘనంగా సన్మానించారు.

– డా.గంగిశెట్టి శివకుమార్.

# "రైతుల పాలిట దీనజన బాంధవుడు ఆచార్య ఎన్.జీ.రంగా"



ఆయన ఓ గొప్ప మేధావి, రైతుల పాలిట కల్పవృక్షం, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పార్లమెంటు సభ్యుడు, పేదల పాలిట పెన్నిధి, రాజకీయ భీష్ముడు, రైతు సోదరులే ఆయన ప్రియ నేస్తాలు, గొప్ప హేతువాది, స్వాతంత్రోద్యమంలోను, రైతాంగ ఉద్యమాలలోనూ మడమతిప్పని ధీశాలి. అన్నింటినీ మించి రైతే రాజు, రైతే ప్రత్యక్ష దైవంగా భావించే ఆచార్య ఎన్జీరంగా గా ప్రసిద్ధి చెందిన శ్రీ గోగినేని రంగనాయకులు 1900వ సంవత్సరం నవంబరు 7న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ పుణ్య దంపతులు ఇంట రైతుబిడ్డగా జన్మించారు. ఆయన చిన్నతనం నుంచీ కూడా అపారమైన తెలివితేటలతో అపర మేధావిలా ఉండేవారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడు కార్ల్ మార్క్స్ రచించిన "దాస్ కాపిటల్" గ్రంథాన్ని ఎంతో లోతుగా అధ్యయనం చేశారు. దాంతో మార్క్సిజంపై అభిమానం పెంచుకున్నారు. గుంటూరు ఏసీ కాలేజీలో డిగ్రీ చదివారు. ఆ తరువాత చదువు మీద ఆసక్తితో ఈ చదువుల తల్లి ముద్దు బిడ్డ ఇంగ్లాండులోని ఆక్సుఫర్డ్ యూనివర్సిటీలో రాజకీయ, సాంఘిక శాస్త్రాల్లో పట్టభద్రులై హ్యాట్రిక్ సాధించారు.

1924లో భారతీదేవి వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత మద్రాసులోని పంచయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా విధులు నిర్వహించారు. ఉద్యోగం చేస్తున్నా కూడా చేనేత వలస కార్మికుల, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై అధ్యయనం చేయడంతో పాటు రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించారు. తాను పుట్టిన ఊరు నిడుబ్రోలులో రామినీడు రాజకీయ పాఠశాలను నిర్మించారు. దీనిని మహాత్మాగాంధీ ప్రారంభించడం గొప్ప విశేషం. ఈ పాఠశాల ఇప్పటికీ ఎంతో ఆదర్శవంతంగా కొనసాగడం ఆయనలోని సేవానిరతికి గొప్ప నిదర్శనం. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య లాంటి ఉద్దండ పండితులు రామినీడు రాజకీయ పాఠశాలలో చదివి రాజకీయాల్లో అపర మేధావులు వెలుగొందుతున్నారు.

మహాత్మాగాంధీ అభిమానాన్ని చూరగొన్న ఎన్జీరంగా మహాత్మా గాంధీ పిలుపుమేరకు రాజకీయాల్లో అరంగేట్రం చేసి స్వాతంత్రోద్యమంలో ఎంతో చురుగ్గా ఉత్సాహంగా పాల్గొని తనదైన పాత్రని పోషించారు. 1929లో జమీందారీ రైతు సంఘాన్ని స్థాపించడం ద్వారా రైతులందర్ని చైతన్య పరుస్తూ వారందరినీ రైతు సంఘంలో భాగస్వాముల్ని చేసి వారి సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేశారు. ఇంకా రైతు కూలీ ఉద్యమానికి నేతృత్వం వహించారు. ఈ రైతు బాంధవుడు రైతుకూలీల సమస్యలపై గాంధీజితో చారిత్రాత్మక చర్చలు జరిపారు. ఇలా జరిగిన చర్చల్లోని ముఖ్యాంశాలపై "బాపు దీవెనలు" అన్న పేరుతో ఒక పుస్తకాన్ని వెలువరించారు. ఈ పుస్తకం రైతన్నలకు ఎంతో ఉపయుక్తంగా ఉంది. ఇంకా ఎంతో గొప్ప రచయితగా జీవితంలో తన అనుభవాలన్నింటిని క్రోడీకరించి పుస్తకాలుగా ముద్రించారు. పుస్తకాలు ఇప్పటికి ఎంతో ప్రాచుర్యం పొందుతున్నాయి. రంగా అంతర్జాతీయ ఉత్పత్తిదారుల సమాఖ్య యొక్క వ్యవస్థాపక అధ్యక్షులలో ఒకరుగా తనదైన పాత్రలో ఎంతో గొప్పగా విధులు నిర్వహించారు. అలాగే వీరు ఈ సమాఖ్య నుంచి అనేక అంతర్జాతీయ సదస్సులో భారతదేశం తరపున ప్రతినిధిగా పాల్గొని విదేశీయులందరి మన్ననలను పొందారు.

ఈయన మొదట కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మార్లు ఎంపీగా పోటీచేసి గెలుపొందారు. ఆ తర్వాత సొంతంగా భారత కృషికార్ లోక్ పార్టీ ఆధ్వర్యంలో స్వతంత్ర పార్టీని స్థాపించి ఈ పార్టీల తరపున కూడా ఎంపీగా పోటీ చేసి 1934 జూలై 11 నుంచి రైతులు ప్రతినిధిగా పార్లమెంటులో అడుగు పెట్టిన రంగా 1992 వరకు సుదీర్ఘకాలం పార్లమెంటు ఎగువ, దిగువ సభల్లో ఓ గొప్ప పార్లమెంటీరియన్ గా ఎంతో హుందాగా విధులు నిర్వహించి గిన్నీస్ రికార్డు సృష్టించారు. రైతుల పాలిట అలుపెరుగని పోరాటం చేసిన ఈ రైతు బాంధవుడు "పద్మ విభూషణ్" తోపాటు అనేక అవార్డులను కైవసం చేసుకొని అవార్డులకే వన్నె తెచ్చారు.

ఎన్.జి.రంగా స్త్రీల పట్ల ఔన్నత్యం, ఔదార్యం, గౌరవం ప్రదర్శించేవారు. స్త్రీకి సమానత్వం ఇవ్వాలనేది ఆయన తన తన భార్య విషయంలో ఆచరించి చూపించిన గొప్ప స్త్రీవాది. రంగా సామాన్యంగా కనిపించే అసామాన్యమైన వ్యక్తిగా ఎంతో ఉన్నతమైన ప్రజా జీవితాన్ని గడిపారు. అందుకే ఇటు శ్రీకాకుళం నుంచి అటు చిత్తూరు జిల్లా వరకు ప్రతి రైతు కుటుంబం ఆయన ఫోటో పెట్టుకుని కనిపించే దైవంగా ఆరాధిస్తారు. ఆయన తన యాభై ఏళ్ల పార్లమెంటరీ జీవితంలో ఏ పదవిని ఆశించకుండా దేశ నాయకుడిగా, రైతు నాయకుడిగా సేవలందించిన రైతు ఉద్యమ పితామహుడు, ఉత్తమ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్.జి.రంగా 1995 జూన్ 9న దైవ సాన్నిధ్యం చెందారు. ఈయన పేరు మీద ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జాతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపించి ఆయన మీదున్న గౌరవాన్ని చాటుకున్నారు ప్రభుత్వం వారు.

– పింగళి భాగ్యలక్ష్మి,
కాలమిస్టు రచయిత్రి (ఫ్రీలాన్స్ జర్నలిస్ట్),
గుంటూరు 9704725609



# కుదేలవుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

మోడీ సర్కార్ వచ్చాక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. నిజానికి దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోంది.

నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5 శాతం మేర నిరుద్యోగం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే ఆర్థికమాంద్యం దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణానికి విరుగుడుగా ఆర్థికమాంద్యాన్ని ప్రయోగిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఎగుమతులు పెరగడం మాట అటుంచి తగ్గే ప్రమాదం ఉంది. ఇక గృహాల, భూముల మార్కెట్ విలువలను కృత్రిమంగా పెంచడం ద్వారా మన దేశంలో అంతగా ఫలితాన్ని సాధించడం లేదు. ఒక చిన్న సామాజిక తరగతిని మరింత ధనవంతులుగా చేయడానికి మాత్రమే అది తోడ్పడుతుంది. మొత్తంగా చూస్తే మన దేశ ఆర్థిక వృద్ధి అనేది పెరుగుతుందని ఆశించడానికి ఏ కారణమూ కనిపించడంలేదు. పైగా అది తగ్గుముఖం పడుతోందని చెప్పడానికి తగిన కారణాలు ఉన్నాయి. పెట్టుబడుల వృద్ధి రేటు తగ్గుతోంది. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న నేపథ్యంలో వినిమయం తగ్గుతోంది. ఐఎంఎఫ్ కూడా ప్రైవేటు వ్యక్తుల వినిమయంగాని, పెట్టుబడులు గాని పెరగని కారణంగానే భారతదేశ ఆర్థికవృద్ధి తగ్గుముఖం పట్టనున్నట్టు చెప్తోంది. ఇంత తేడా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యయం పెంచడం ద్వారా దానిని అధిగమించగలిగే పరిస్థితి ఎటుతిరిగీ లేనే లేదు.ఇన్ని పరిమితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం తాను ఏయే పద్దుల మీద ఖర్చు చేస్తోందో ఆ ఖర్చు కేటాయింపులను మార్చితే మన ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని ప్రేరేపించే అవకాశాలు ఉన్నాయి.సరుకుల ఉత్పత్తి ప్రధానంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో జరుగుతుంది. ఆ పరిశ్రమలకు మిగిలే లాభాలు చాలా తక్కువగా ఉంటాయి. అంతేగాక, ఆ చిన్న పరిశ్రమల యజమానులు తమ వద్దకు వచ్చిన సొమ్మును మళ్ళీ పెట్టుబడి రూపంలోనో, ఖర్చు రూపంలోనో మార్కెట్ లోకి మరోసారి పంపిస్తారు. ఆ విధంగా శ్రామిక ప్రజలకు నేరుగా అందేలా ప్రభుత్వం ఖర్చు చేస్తే అది రెండు, మూడింతలు మార్కెట్ లో వినిమయం జరగడానికి, అంటే డిమాండ్ పెరగడానికి దోహదపడుతుంది. అదే మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తే అప్పుడు ఆ ఖర్చులో ఎక్కువ భాగం దిగుమతుల కోసం గాని, ప్రాజెక్టులు చేపట్టిన కార్పొరేట్ల దగ్గర మిగులు రూపంలో గాని ఉండిపోతుంది.

మార్కెట్ లోకి ఎక్కువ భాగం రావడం అనేది ఉండదు. అందువలన మార్కెట్‌లో డిమాండ్ పెరగడానికి అంతగా దోహదపడదు. ఈ క్రమంలో దేశీయ ఆర్థిక విధానం అవసరం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునే ందుకు అవసరమైన చర్యలకు ఉపక్రమించాలి. దేశ స్ఫూర్తిని పరిరక్షించుకోవడానికి, భాజపా వ్యతిరేక శక్తులను ఐక్యం చేయడానికి ఇదే సరైన సమయం అంటున్న నేతలు అందుకు కార్యా చరణ గురించి చర్చించి ఉంటే బాగుండేది.

# నగరంలో ఆయిల్ ట్యాంకర్ బోల్తా

### ట్రాఫిక్ జామ్‌తో వాహనాదరుల ఇక్కట్లు

**హైదరాబాద్,జూన్7(ప్రజా మంటలు):** నగరంనడి బొడ్డున మెహదీపట్నం, మాసబ్ ట్యాంక్ రూట్లో ట్రాఫిక్ జాం అయ్యింది. బుధవారం ఉదయం ఓ ఆయిల్ ట్యాంకర్ ఈ రహదారిలో బోల్తా పడటంతో.. ట్యాంకర్ లోని ఆయిల్ అంతా రోడ్డుపై పడిపోయింది. దీంతో వాహనాలు జారిపోతున్నాయి. దీంతో వాహనాలు అన్నీ రోడ్డుకు పక్కగా.. వెళు తుండటంతో.. ట్రాఫిక్ మొత్తం జాం అయ్యింది. ఉదయం ఆఫీసులకు వెళ్లే సమయం కావటంతో.. ఒక్కసారిగా వేలాది వాహనాలు రోడ్డు ఎక్కటంతో.. ఐదు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాంతం ట్రాఫిక్ జాం అయ్యింది. మెహదీపట్నం, మాసబ్ ట్యాంక్, లక్డీకాపూల్, మెహదీపట్నం ? గచ్చిబౌలి రూట్లలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. రెండు గంటలుగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పోలీసులు రంగంలోకి దిగినా పరిస్థితిలో మార్పు లేదు. రోడ్డుపై పడిన ఆయిల్ పై ఇసుక, మట్టి వేస్తున్నారు. అయినా వాహనాలు జారుతుండటంతో.. నిదానంగా సాగుతున్నాయి. సహజంగా ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. అలాంటి రూట్లో ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడటంతో.. ట్రాఫిక్ జాం అయిపోయింది. ఉదయం 8, 9 గంటలకు ఇళ్ల నుంచి బయలుదేరిన వాహనదారులు.. 11 గంటల వరకు ఆఫీసులకు చేరుకోలేదు.

# లక్నోలో మరో గ్యాంగ్‌స్టర్ హత్య

### లాయర్ల వేషంలో వచ్చి కోర్టు వద్ద కాల్పులు

### కాల్పుల్లో సంజీవ్ జీవా అక్కడిక్కడే హతం

**లక్నో,జూన్7(ప్రజా మంటలు):** ఉత్తర్ ప్రదేశ్‌లో మరో గ్యాంగ్‌స్టర్ హతమయ్యాడు. అనూహ్యంగా కోర్టు వద్ద దుండగులు జరిపిన కాల్పుల్లో మృతి చెందాడు లక్నో సివిల్ కోర్టు వెలుపల గ్యాంగ్ స్టర్, ముఖ్తార్ అన్సారీ సన్నిహితుడు సంజీవ్ జీవాపై కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో అతను ప్రాణాలు కోల్పోయాడు. అతనిపై కాల్పులు జరిపిన దుండగుడు లాయర్ వేషంలో ఉన్నట్టు సమాచారం. బీజేపీ నేత బ్రహ్మదత్ ద్వివేది హత్య కేసులో నిందింతుడిగా ఉన్న జీవాను విచారణ నిమిత్తం పోలీసులు లక్నో కోర్టుకు తీసుకువచ్చారు. ఈ సమయంలోనే ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఈ కాల్పుల్లో ఓ యువతి కూడా గాయపడింది. ఓ పోలీస్ కాలుకు బుల్లెట్ గాయమైంది. అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ గ్యాంగ్ స్టర్ పై గతంలో పలు క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పోలీసుల కస్టడీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ కాల్చి చంపబడిన రెండు నెలల తర్వాత ఈ ఘటన జరగడం పలు ఆందోళనలకు దారి తీస్తోంది. దుండగులు లాయర్ల వేషంలో వచ్చి జీవాపై కాల్పులు జరిపారని, ఆ తర్వాత దుండగుడు అక్కడ్నుంచి పారిపోయినట్టు సమాచారం. పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుపుతున్నారు. హత్యకు గల కారణాలు, ఎవరు, ఎందుకు చేశారన్న వివరాలను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. జీవా కాంపౌండర్‌గా కెరీర్ ప్రారంభించాడు. ఆపై అండర్ వరల్డ్ లో సభ్యుడిగా మారాడు. 2018లో బాగ్ పత్ జైలులో కాల్చి చంపబడిన మున్నా బజరంగీకి జీవా సన్నిహితుడు. బీజేపీ ఎమ్మెల్యే కృష్ణానంద్ రాయ్ హత్యలో ముఖ్తార్ అన్సారీతో పాటు సంజీవ్ మహేశ్వరి జీవా కూడా నిందితుడిగా ఉన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో 9న సంక్షేమ దినోత్సవం

### బిసి కులవృత్తులకు లక్ష గ్రాంట్ అందచేత

### మంచిర్యాలలో ప్రారంభించనున్న కెసిఆర్

### అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి గంగుల

**హైదరాబాద్,జూన్7 ప్రజా మంటలు:** బీసీ కులవృత్తుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వేడుకల విజయవంతం చేయాలని ఆదేశించారు. కులవృత్తుల్లో ఉన్నవారికి ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బ్యాంకు లింకేజీ లేకుండా రూ.లక్ష గ్రాంట్‌ను అందించే అందించే కార్యక్రమానికి సంబంధించి సహచర మంత్రి హరీశ్‌రావు, సీఎస్ శాంతికుమారితో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంచిర్యాలలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా చెక్కులను అందించి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. అదే రోజు జిల్లాల పరిధిలో నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో లబ్దిదారులకు చెక్కులు అందించాలని సూచించారు. ÷ులవృత్తుల్లో కొనసాగుతున్న వారిని అభివృద్ధి చేసేందుకు, వారికి ఆర్థిక సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని పునరుద్ఘాటించారు. పథకం దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇది నిరంతర కార్యక్రమం అని, దీని కింద లబ్దిదారులను గుర్తించి ప్రతినెలా 15న లబ్దిదారులకు సంబంధిత ఎమ్మెల్యేలతో చెక్కులు పంపిణీ చేస్తామని మంత్రి గంగుల తెలిపారు. అయితే ఈ దరఖాస్తులను పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తామని ఆయన స్పష్టం చేశారు. పథకం గ్రౌండింగ్‌లో ఆయా కులవృత్తులకు దోహదపడే పనిముట్లు, పరికరాలు కొనుగోలు చేసేందుకు లబ్దిదారులకు సహకరించడంతో పాటు వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని, రెండేళ్ల వరకూ ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా లబ్దిదారులకు ఆర్థికంగా ఉన్నత స్థితిని సాధించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. సంగారెడ్డి నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో హరీశ్‌రావు పాల్గొన్నారు. నిరుపేద చేతివృత్తిదారులను గుర్తించి వారికి ఆర్థిక చేయూతనిచ్చేలా కలెక్టర్లు శ్రద్ధ వహించాలని సూచించారు. వీసీలో పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బీ వెంకటేశం, ఎస్సీ డెవలప్‌మెంట్ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఆర్థికశాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసు

### డీఈ పూల రమేశ్ అరెస్టుతో కీలక మలుపు

**హైదరాబాద్,జూన్7(ప్రజా మంటలు):** టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసు వరంగల్ జిల్లాకు చెందిన డీఈ పూల రమేశ్ అరెస్టుతో కీలక మలుపు తిరిగింది. ఇప్పటి వరకు ఈ కేసులో సిట్ 50 మందిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా ఇందులో 15 మంది బెయిల్ పై బయటికి వచ్చారు. ప్రధాన నిందితులు ప్రవీణ్?, రాజశేఖర్? జైల్లోనే ఉన్నారు. ఈ కేసులో 37 మంది పేర్లతో చార్జి షీట్ ను ప్రిపేర్ చేసే పనిలో సిట్ నిమగ్నమైంది. ఏఈ ప్రశ్నపత్రాలను లీక్ చేసిన ఎన్పీడీసీఎల్ డీఈ పూల రమేశ్? అరెస్టు తర్వాత కీలక పరిణామం చోటు చేసుకుంది. తన భార్య పేరిట హైదరాబాద్ లో కోచింగ్ సెంటర్ నడుపుతున్న రమేశ్ ఏకంగా 80 మందికి ఏఈ ప్రశ్నపత్రం అమ్మినట్టు సిట్ భావిస్తున్నది. ఆ 80 మంది ఎవరు..? వారి వివరాలేంటి..? ఎవరెవరు ఎంతకు క్వశ్చన్ పేపర్ కొనుగోలు చేశారు..? అనే కోణంలో సిట్ దర్యాప్తు చేస్తున్నది. వాలఎవరో తేలితే అరెస్టు చేసేందుకు సిట్ రెడీ అవుతున్నది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అభియోగపత్రం సిద్ధం చేసే పనిలో నిమగ్నమైంది. పూల రమేశ్ నుంచి ప్రశ్నపత్రం కొనుగోలు చేసిన వారి పేర్లతో తర్వాత అనుబంధ చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉంది.

# భారసలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**ధర్మపురి జూన్ 07 (ప్రజా మంటలు):** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం కొండాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి మాజీ సర్పంచ్ పర్షవేని మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ జల్లెల్ల చంద్రయ్యతో పాటు 50 మంది కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామ అభివృద్ధి కాంక్షించి ధర్మపురి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

కార్యక్రమంలో మండల మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణారెడ్డి ఫ్యాక్స్ చైర్మన్ గూడా రామ్



రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ రైతుబంధు సమితి అధ్యక్షులు చుక్క శంకర్రావు ఆలయ కమిటీ చైర్మన్ పదిరా నారాయణరావు వెలగటూర్ మండల పార్టీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అంటే..కాళేశ్వరం చంద్రశేఖర్ రావు

### తెలంగాణ ప్రగతిని వివరించేందుకే దశాబ్ది ఉత్సవాలు

### కాంగ్రెస్ హయాంలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి జరిగిందా

### ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో కూడా కెసిఆర్‌కు తెలుసు

### సాగునీటి ప్రగతి ఉత్సవంలో ఎమ్మెల్సీ కవిత



**నిజామాబాద్,జూన్7 (ప్రజా మంటలు):** ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసిన గొప్పవ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసీఆర్ అంటే కాలువలు, చెక్‌డ్యాంలు, రిజర్వాయర్లు అని చెప్పారు. స్వల్పకాలంలో రాష్ట్ర గతినే మార్చే ప్రాజెక్టును నిర్మించిన ముఖ్యమంత్రిని.. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని కాకుండా కాళేశ్వరం చంద్రశేఖర్ రావు అని పిలవాలన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్‌లోని న్యూ అంబేద్కర్ భవన్‌లో సాగునీటి దినోత్సవంలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం కాళేశ్వరం గురించి గర్వంగా చెప్పుకోవాలన్నారు. ఎందుకంటే ప్రపంచంలోనే అతి పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పారు.

కష్టపడి తెచ్చుకున్న తెలంగాణలో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఇక్కడి వ్యక్తి పనిచేశారు. కానీ అప్పుడు ఎన్ని నిధులు వచ్చాయి.. ఇప్పుడు ఎన్ని నిధులు వచ్చాయో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. కాలువలు తవ్వి రూ.వేల కోట్లు దోచుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు. సీఎం కేసీఆర్ హయాంలో జిల్లా నీటిపారుదల రంగానికి రూ.5 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. పారదర్శక పాలన ఉంది కాబట్టే 21 రోజులపాటు ప్రతీ శాఖలో సాధించిన ప్రగతిని వివరిస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సాగునీటి పరిస్థితులు చూసి కేసీఆర్ ఎంత బాధ పడేవారో ఒక బిడ్డగా నాకు తెలుసునని వెల్లడించారు. కాళేశ్వరంతో ఎక్కువ లబ్దిపొందుతున్నది నిజామాబాద్ జిల్లాయేనని తెలిపారు. ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడిదుంకుతున్నాయంటే దాని వెనుక కేసీఆర్ శ్రమ ఎంతో ఉందన్నారు. కాళేశ్వరం నిర్మాణం అంటే అది భగీరథ ప్రయత్నం అని తెలిపారు. జిల్లాలో కాళేశ్వరం ద్వారా లక్ష 80 వేల ఎకరాలకు సాగునీరు అందించుకుంటున్నామని చెప్పారు. ఇలాంటి గొప్ప ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వకపోవటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక ఇంజినీర్‌ల సంఖ్యను పెంచుకొని.. ఇరిగేషన్, ఇంజనీరింగ్ విభాగా లను పటిష్ట పర్చుకున్నామని చెప్పారు. అందుకే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. నిజామాబాద్ జిల్లాలో 15 శాతం భూగర్భ జలాలు పెరిగాయని వెల్లడించారు. పదేళ్లలో సాధించిన ప్రగతి సమీక్ష కోసమే దశాబ్ది వేడుకలు నిర్వహిస్తున్నట్లుఎమ్మెల్సీ కవిత అన్నారు. చేసిన అభివృద్ధి చెప్పే సత్తా కేసీఆర్‌కే ఉందన్నారు. సమైక్య పాలనలో కరువు ఉండేదని.. నేడు ఎక్కడ చూసినా పచ్చని పైర్లు కనిపిస్తున్నాని తెలిపారు. కాళేశ్వరం భగీరథ ప్రయత్నమే అని చెప్పుకొచ్చారు. కల్వకుంట్ల చంద్ర శేఖర్ అనేకంటే కాళేశ్వరం చంద్ర శేఖర్‌గా పిలవాలన్నారు. కాంగ్రెస్ పాలనలోకాలువలు తవ్వకుండానే వేలకోట్ల దండుకు న్నారని ఆరోపించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ కాళేశ్వరమన్నారు. కేంద్రం జాతీయ హోదా ఇవ్వక పోవడం సిగ్గుచేటని వ్యాఖ్యలు చేశారు. నిధులు ఇవ్వకపోయినా జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసిన వాడే నిజమైన నాయకుడని తెలిపారు. మహారాష్ట్రతో ఒప్పందం వల్లే జల వివాదాలు లేవని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. దేశాన్ని 50 ఏళ్ల పాటు, ఉమ్మడి రాష్ట్రాన్ని ఓ దశాబ్దం పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి సాగు, తాగునీటిని అందించలేకపోయిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఏంటో ఆ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో సాగు, తాగుకు నీరు పుష్కలంగా అందిస్తున్నామని చెప్పారు. సమైక్య పాలనలో జరిగిన అన్యాయాన్ని ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని విన్నపాలు చేసినా ప్రాజెక్టుకి నిధులు, జాతీయ హోదా ఇవ్వక పోవడం సిగ్గు చేటని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పాలనలో కాలువలు తవ్వి రూ.వేల కోట్లు దోచుకునే వారని అలాంటి వ్యక్తులు కాళేశ్వరంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆక్షేపించారు.

# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి

### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి జూన్ 07 (ప్రజా మంటలు బ్యూరో):** కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణంలోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్ఠరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం.

ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్ఠులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్ఠుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.



### సంకట హర చతుర్థి ప్రత్యేకత

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మరాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్ట గ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం.సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదాయక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

బుధ వారం నాడు కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి " సంకటహర చతుర్థి" ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా,

దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దర్శకత్వంలో , పునరుద్దరణ కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, వేద పండితులు పాలెపు ప్రవీణ్ శర్మ , ముత్యాల శర్మ , స్థానిక వేదపండితులు మధురామ శర్మ , అర్చకులు విశ్వనాథ శర్మ , సాయికుమార్, అభిషేక పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్ , సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, పునరుద్దరణ కమిటి సభ్యులు చుక్క రవి , వేముల నరేష్ భక్తులు పాల్గొన్నారు.



# గల్ఫ్ కార్మికుల పేర్లు రేషన్ కార్డుల నుండి తొలగించొద్దు...

### విద్యా సంస్థలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి జూన్ 07 (ప్రజా మంటలు బ్యూరో):** బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన కార్మికుల పేర్లను రేషన్ కార్డుల నుండి తొలగించవద్దని గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ వలసలపై అవగాహన, చైతన్య కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో గల్ఫ్ కార్మిక కుటుంబాలతో గల్ఫ్ జెఏసి బృందం సమావేశమైంది.

గల్ఫ్ కు వెళ్లిన సన్నకారు, చిన్నకారు రైతులకు రైతుబంధు, రైతు బీమా పథకం వర్తించేలా తగిన చర్యలు తీసుకోవాలని, గల్ఫ్ కార్మికులకు జీవిత బీమా, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ లతో కూడిన సమగ్రమైన సాంఘిక భద్రత పథకం ప్రవేశ పెట్టాలని, అన్ని విద్యా సంస్థలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ఆరోగ్యశ్రీ, గృహ నిర్మాణం వంటి పథకాలను వర్తింపజేయాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయిండ్ల రాజిరెడ్డి కోరారు. కార్యక్రమంలో దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ మిల్కూరి అనసూయ చంద్రయ్య, ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ నాయకులు తాడూరి శ్రీనివాస్, మ్యాడవరం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణలో నీటిపారుదల రంగంలో

# అద్భుత విజయాలు

### సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి జూన్ 07 (ప్రజా మంటలు బ్యూరో) :** తెలంగాణ రాష్ట్రం గడిచిన అన్ని రంగాల్లోనూ అద్భుత ప్రగతిని సాధించిందని ముఖ్యంగా సాగు నీటి రంగం లో సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ధర్మపురి నియోజక వర్గ కేంద్రంలో బుధవారం నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో దశాబ్ది వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన సాగు నీటి దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిదిగా సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కార్యక్రమంకు హాజరైన నియోజకవర్గ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణలో అద్భుత వనరులున్నప్పటికిని అప్పటి పాలకులకు చిత్తశుద్ధి, సరియైన ప్రణాళికలు లేకపోవడంవల్ల సాగు నీరు, కరెంట్ లభ్యం కాక వ్యవసాయం చేసే పరిస్థితులు లేకపోవడంతో ప్రజలు వలసలు పోవడం జరిగిందని, మరికొందరైతే ఆత్మహత్యలకు పాల్పడ్డారని అలాంటి దుస్థితి నుండి వ్యవసాయం అంటే ఒక పండుగలా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు.



దయనీయ స్థితిలో నిలిచిన ఇరిగేషన్ రంగాన్ని చక్క దిద్దాడానికై చక్కటి ప్రణాళికలతో కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు నిర్మించి కోటి ఇరవై ఐదు లక్షల ఆయకట్టు కు సాగు నీరు అందేలా చేసిన అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని మంత్రి కొనియాడారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సాధించిన ప్రగతిని గురించి అందరూ చర్చించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

తెలంగాణ రాష్ట్రం దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలిస్తే అది ఓర్వలేని వారు కపట రాజకీయాలు చేస్తూ ప్రజలోకి తప్పుడు సమాచారం పంపిస్తున్నారని, అభివృద్ధిపై వాస్తవాలను గ్రామాల్లో కి తీసికెళ్ళేవిదంగా ఈ సమావేశాలు వినియోగించుకోవాలని మంత్రి కోరారు.

సమావేశానికి జగిత్యాల జెడ్పి చైర్పర్సన్ దావా వసంత, అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లల శ్రీకాంత్ రెడ్డి, ఎంపిపి ఎడ్ల చిట్టిబాబు, జెడ్పిటిసిలు బత్తిని అరుణ, బాదినేని రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, ధర్మపురి రైతు సమన్వయ అధ్యక్షులు సౌల్ల భీమయ్య, డిఆర్డిఓ కె. లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఈఈ కాలేశ్వరం నూనె శ్రీధర్, ఈఈ ధర్మపురి నారాయణరెడ్డి, డీ ఈ రమేష్ ధర్మారం, డీ ఈ గొల్లపల్లి అరుణోదయ కుమార్, ఎ ఇ లు లు ధర్మపురి సాజిత్, మహేష్, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎం పి ఓ నరేష్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, టిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనం, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం

# భవన నిర్మాణాలకు భూమి పూజ చేసిన ఎంఎల్ఏ సతీష్ కుమార్



**అక్కన్నపేట జూన్ 07 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించే నూతన గ్రామపంచాయతీ భవనానికి మరియు అలాగే నూతన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లిమిటెడ్ భవన నిర్మాణానికి శంకు స్థాపన, భూమి పూజ హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... హుస్నాబాద్ నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు చేస్తున్నామని, కొన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు పూర్తి చేసి ప్రారంభించుకున్నామని అలాగే రానున్న రోజులలో అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు నిర్మిస్తామని తెలిపారు. గ్రామ స్వరాజ్యం తోనే రాష్ట్రం సౌభాగ్యంగా ఉంటుందని గ్రామంలో అన్ని మౌలిక వసతులు సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీలు, రోడ్లు, సామాజిక భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, చెరువులు కట్టల మరమ్మత్తులు, కుంటల మరమ్మత్తులు ఇలా చెప్పుకుంటూ పోతే స్వరాష్ట్రంలో గ్రామాల రూపురేఖలు మారాయని అన్ని గ్రామాలు ఈరోజు గణనీయమైన అభివృద్ధి సాధించాయని హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్రస్థాయిలో కొన్ని గ్రామపంచాయతీలు అవార్డులు కూడా సొంతం చేసుకున్నాయని, అధికారుల సహకారం, ప్రజల ఆశీర్వాదంతోనే అభివృద్ధి సాధ్యమైందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చేర్మెన్ కొండూరు రవీందర్ సిద్దిపేట జిల్లా వైస్ జెడ్పీ చైర్ పర్సన్ రాయి రెడ్డి రాజిరెడ్డి అక్కన్నపేట్ ఎంపిపి గుగులోతు లక్ష్మి బీ లు నాయక్ అక్కన్నపేట్ జెడ్పిటిసి భూక్యా మంగా శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ. ప్రభుత్వం బీసి కులవృత్తులు, చేతివృత్తుల వారికి ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించటానికి జూన్ 9న సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభిస్తారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లబ్దిదారులకు సహాయం అందించాలని అన్నారు. బీసీ కుల, చేతి వృత్తుల వారు ఆన్ లైన్ లో సాయంత్రం వరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జూన్ 9న లాంచనంగా ప్రారంభిస్తున్నామని, జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించిన తరువాత విచారణ చేపట్టి ప్రతి నెలా దశల వారిగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. బీసి కుల, చేతివృత్తుల వారికి అందించే ఆర్థిక సహాయం కోసం రెండు సంవత్సరాల క్రితం జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం అంగీకరించాలని, కుల, ఆదాయం ధృవీకరణ పత్రం మొదలగు పత్రాలతో జూన్ 20 వరకు దరఖాస్తులు చేసుకోవాలని మంత్రి సూచించారు.

జూన్ 20 వరకు ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి లబ్దిదారుల జాబితా ఇంచార్జ్ మంత్రి ఆమోదం పోందిన తరువాత వెబ్ సైట్ లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని, ఆ జాబితా వరుస క్రమం ప్రకారం ప్రతి నెలా 15 తారీఖు లోపు పారదర్శకంగా ఆర్థిక సహాయం అందుతుందని, స్థానిక ఎమ్మెల్యల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 9న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, ప్రతి నియోజకవర్గ కేంద్రంలో యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సూచించారు.

మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.... బీసీ కుల వృత్తుల వారికి కుటుంబంలో ఒకరికి చోప్పున ప్రభుత్వం ఆర్థిక సహాయం లక్ష రూపాయలు అందిస్తుందని, దీనిని సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం యూనిట్ గ్రౌండ్ చేసి సదరు ఫోటోలు ఆన్ లైన్ లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జూన్ 9న లాంచనంగా బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ప్రతి నెలా 15వ తారీఖు నాడు దశల వారీగా లబ్దిదారులకు సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 14న నిర్వహించే వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి నియోజకవర్గానికి అదనంగా లక్ష రూపాయల నిధులు వైద్య శాఖ నుంచి విడుదల చేస్తున్నామని, పండుగ వాతావరణంలో వైభవోపేతంగా వైద్యశాఖ దినోత్సవం నిర్వహించాలని పేర్కొన్నారు.

వైద్యశాఖలో మంచి పనితీరు కనబరిచిన అధికారులకు, ఏఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు అవార్డులు అందించాలని అన్నారు. వైద్య శాఖలో పనిచేసే మహిళ ఉద్యోగులకు చీరలు పంపిణీ చేయాలని, ఏఎన్ఎం లకు బీపి యంత్రాలు అందించాలని అన్నారు. 24 జిల్లాలలో కెసిఆర్ న్యూట్రిషన్ పథకాలు ప్రారంభించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని, వైద్య విద్యార్థులను వేడుకలకు ఆహ్వానించాలని, ఆరోగ్యశ్రీ సేవలు, డయాలసిస్, కంటి వెలుగు, కేసీఆర్ కిట్ లబ్దిదారులు పాల్గోనేలా చూడాలని అన్నారు. సి.ఎస్. మాట్లాడుతూ.... బి.సి. చేతి, కుల వృత్తులు చేసుకునే వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించుటకు గాను ఆన్లైన్ లో జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. పారదర్శకంగా లబ్దిదారులకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసి కులవృత్తులు ఆర్థిక సహాయం, అవకాశం ఉన్న చోట కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... బీసీ రుణాల గురించి, రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించడం, ఇంటి పట్టాల పంపిణీ మొదలగు అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి బి రవీందర్, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కొర్నిలియస్, తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలు - సాగునీటి దినోత్సవం



**జనగామ జూన్ 07 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సాగునీటి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్,లు హాజరయ్యారు. సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీరుకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి గుంటకు నీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించుకుని పనిచేశారని ఆయన చేసిన కృషి ఫలితం వల్ల ప్రస్తుతము భూగర్భ జలాలు గ్రౌండ్ లెవెల్ పెరిగాయని తద్వారా పంటలు సమృద్ధిగా పండాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సాగునీరు అందించడం జరుగుతుందని రైతులు వ్యవసాయ ఆధారిత పనులు విజయవంతంగా జరుగుతున్నాయని గుర్తుకు చేశారు ఈ దశాబ్ది ఉత్సవాల్లో సాగు నీరు దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పడక ముందు సాగునీరు పరిస్థితులను ఎలా ఉన్నాయో గుర్తు చేశారు. ప్రస్తుతము సాగునీరుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ చెరువులు, కుంటలు, కేనాల్ల ద్వారా వాటర్ మేనేజ్మెంట్ సిస్టంను పక్కాగా అమలు చేసి గ్రౌండ్ వాటర్ నూ పెంచారు. గ్రామాల్లో సాగునీరు సమృద్ధిగా ఉండడం వలన ఇతర రాష్ట్రాలకు ఇతర జిల్లాలకు వలస పోయిన అందరూ మళ్లీ గ్రామాల్లోకి వచ్చి వ్యవసాయం సాగునీరు ఆధారిత రంగాలలో ఉపాధి పొందుతున్నారని తెలియజేశారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం సాగునీరు పై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య వచ్చిన ప్రతినిధులతో తిలకించారు. ఈ కార్యక్రమంలో సాగునీరు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మంగిలాల్ డీఈ రవి, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పిటిసి ఎంపీటీసీలు ఎంపీపీలు సర్పంచులు జిల్లా స్థాయి అధికారులు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన వరి ధాన్యం డబ్బులను

# సకాలంలో రైతుల అకౌంట్లలో జమ చేయాలి

### తెలంగాణ రైతు ఐక్యవేదిక

### రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్



**హైదరాబాద్ జూన్ 07 (ప్రజామంటలు):** ఆరుగాలం కష్టపడి పండించిన రైతుల వద్ద కొనుగోలు చేసిన వరి ధాన్యం డబ్బులను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో తక్షణమే రైతుల అకౌంట్లలో జమ చేయాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో బుధవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ.... సింగిల్ విండో, ఐకెపి ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత 48 గంటలలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ప్రగల్బాలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం సుమారుగా 25 నుండి 30 రోజులు కావస్తున్నప్పటికీ ఇంతవరకు రైతులకు ధాన్యం డబ్బులను చెల్లించకపోవడం విచారకరమన్నారు . పెట్టుబడి సహాయం అని చెప్పే ముఖ్యమంత్రి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు బంధు ఎందుకు విడుదల చేయడం లేదన్నారు. ఒకవైపున కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన వరి ధాన్యం డబ్బులు రాలేక మరొకవైపున రైతుబంధు డబ్బులు అందక అన్నదాతలు పెట్టుబడుల కోసం ప్రైవేట్ వ్యాపారుల వద్ద అప్పుల కోసం వెతుక్కునే పరిస్థితి నెలకొందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో రైతులు పంట సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులను సిద్ధం చేసుకునేందుకు వాటిని కొనుగోలు చేయడానికి డబ్బులు అవసరం ఉన్నందున సకాలంలో వరి ధాన్యం కొనుగోలు డబ్బులను తక్షణమే రైతుల అకౌంట్లలో జమ చేసి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విలేజ్ టూ విలేజ్ క్రికెట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం



**రాయికల్ జూన్ 07 (ప్రజామంటలు):** రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ %ఢ% స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న విలేజ్ టూ విలేజ్ క్రికెట్ పోటీలలో భాగంగా నేడు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా ఇబ్రహీంపట్నం జట్టు నిలువగా రన్నర్ జట్టుగా మల్లాపూర్ నిలిచింది. ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎంఆర్ఓ రవీందర్. ఎస్ఐ నవీన్ కుమార్ లు విజేత గా నిలిచిన ఇబ్రహీంపట్నం జట్టుకు ట్రోపీ తో పాటు 20,000 రూపాయల నగదు అందచేశారు. రన్నర్ జట్టుగా నిలిచిన మల్లాపూర్ జట్టుకు ట్రోఫీ తో పాటు 10,000 రూపాయల నగదును అందచేశారు. అనంతరం క్రీడాకారులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానంతో పాటు ఇంత గ్రాండ్ గా నిర్వహించిన రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులను ఎంఆర్ఓ రవీందర్, ఎస్ఐ నవీన్ కుమార్ లు అభినందించారు. సహకరించిన ప్రధాన దాతలు ఎంఆర్ఓ, ఎస్ఐ లకు దువాక పవన్, కుందేళ్ల రాజేష్ సహకరించిన దాతలందరికి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వేములవాడ దేవ రాజం, క్యాసియర్ కత్తి నరేష్, మోతే రవి, ఎండీ అశ్రఫ్, నిమ్మల అశోక్, దాతలు కార్య వర్గ సభ్యులు, కమిటీ సభ్యులు క్రీడాకారులు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బీ.సి. కులవృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

### జూన్ 9న లాంచనంగా ప్రారంభం

### మంత్రి గంగుల కమలాకర్

### జూన్ 9న ప్రతి నియోజకవర్గంలో ప్రారంభించాలి

### జూన్ 20 వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**జనగామ జూన్ 07 (ప్రజామంటలు):** బీసి కులవృత్తులు, చేతి వృత్తుల వారికి ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని జూన్ 9న సంక్షేమ సంబురాల సందర్భంగా లాంచనంగా ప్రారంభించాలని రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి నుండి ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వీడియో సమావేశంలో పాల్గొనగా, హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బి.సి. సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వీడియో సమావేశం నిర్వహించి బి.సి. కుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించగా, జనగామ జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశం నుండి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్‌తో కలిసి పాల్గొన్నారు.

## పునీత్ సాగర్ అభియాన్‌లో భాగంగా

# ఎన్‌సిసి క్యాడెట్ల ర్యాలీ

### పరిసరాల పరిశుభ్రతపై నినాదాలు

**హనుమకొండ జూన్ 07(ప్రజామంటలు):** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ 1 (టి) సిటిఆర్ యూనిట్, వరంగల్ గ్రూప్‌లోని ఎన్‌సిసి





క్యాడెట్లు కళాశాల సమీపంలోని వడ్డేపల్లి సరస్సు వద్ద పునీత్ సాగర్ అభియాన్‌ను నిర్వహించారు. నిట్ ఇనిస్టిట్యూట్ నుంచి వడ్డేపల్లి చెరువు వరకు ర్యాలీ నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటూ నినాదాలు చేశారు. సమీపంలోని కాలనీవాసుల సహకారంతో ఎన్‌సిసి క్యాడెట్‌లు సరస్సు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి డాక్టర్ డి.హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి అధికారి మాట్లాడుతూ.... ప్రజలకు సామాజిక స్పృహ కలిగించడం కోసం ఈ పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసిన బిజెపి నాయకులు

### కష్టాల్లో తోడు నిలుస్తున్న జేఎస్ఆర్

**భీమదేవరపల్లి జూన్ 07(ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం రాంనగర్ గ్రామంలో ఇటీవల మరణించిన భూక్య



నాగులు కుటుంబ సభ్యులను హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసారు.

## "ప్రేయసి కోసం చోరీ" లా?!

### సెల్ ఫోన్, ల్యాప్ టాప్ చోరి

**జగిత్యాల జూన్ 07 (ప్రజామంటలు):** జగిత్యాల మండలం పొలాస గ్రామంలో గత మూడు రోజులుగా ఇద్దరు యువకులు చోరీలకు పాల్పడుతూ చోరీ చేసిన వస్తువులను ప్రేయసికి అందజేసిన ఘటన పొలాసలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే 18 సంవత్సరాల యువకుడు ఒకరు, మరొకరు (24) సంవత్సరాలు వీరిద్దరూ ఓ ఇంట్లో సెల్ఫోను, ల్యాప్టాప్ చోరి చేశారు. అంతేకాకుండా ఓ దాబాలో నుండి నగదు చోరీ చేసినట్లు తెలిసింది. స్థానికులు సిసి ఫుటేజ్ ద్వారా వీరిద్దరిని పసిగట్టి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా జగిత్యాల రూరల్ పోలీసులు బుధవారం చోరీకి పాల్పడ్డ వారిని అదుపులోకి తీసుకొని



విచారించగా వీరిలో ఒకరు పొలాస గ్రామానికి చెందిన ఓ అమ్మాయిని ప్రేమిస్తున్నానని తాను చోరీ చేసిన వస్తువులను ఆమెకు ఇవ్వడం జరిగిందని పోలీసులకు తెలిపినట్లు సమాచారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. యువకులు చెప్పినట్లు ప్రేయసి కోసము చోరీ చేస్తున్నారా లేక వారి స్వంత జల్సాల కోసం చేస్తున్నారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

# పేదోడి బతుకు కోరే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ

**గుడిసె వాసులకు పట్టాలు ప్రభుత్వం వెంటనే ఇవ్వాలి**

**ఓగులాపురంలో ప్రజాగర్జన పోస్టర్ ఆవిష్కరణ**

**11 న బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపు**

**హన్మకొండ జూన్ 07 (ప్రజామంటలు):** ఈ నెల 11న జరుగు ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలనీ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పిలుపునిచ్చారు. బుధవారం దామెర మండలంలో ఓగులాపురం గుడిసెల దగ్గర ప్రజాగర్జన గోడ పోస్టర్‌ను ముఖ్యఅతిథిగా కర్రె బిక్షపతి హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు కొట్టేపాక రవి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇండ్ల స్థలాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అన్నారు. అంతేకాకుండ అర్హత కలిగిన



వారికీ డబుల్ బెడ్ రుములు ఇవ్వాలన్నరు. జిల్లా కౌన్సిల్ సభ్యులు కట్టేపాక రావన్న మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికీ పట్టాలు ఇవ్వాలన్నారు. గృహలక్ష్మి స్కీమ్ కింద ప్రతి వారికీ పది లక్షలు ప్రభుత్వం కేటాయించాలని కోరారు. అదేవిదంగా 58 జీవో ప్రకారం 2020 సంవత్సరం సంబంధం లేకుండా పట్టాలు ఇవ్వాలన్నారు. అంతే కాకుండ 59 జీవో ప్రకారం 500 గజాల లోపు వారికీ నామమాత్ర ధరతో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రానున్న 11న కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ప్రజాగర్జన బహిరంగ సభకు వేల సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అంబి సాంబయ్య, దండు భాస్కర్, రాజేష్, వేల్పుల అఖిల, ప్రమీల, సునీత, మంజుల, గుడికందుల శివకుమార్, సరిత, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలి మృతికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

**కుటుంబాన్ని సందర్శించిన సిపిఐ నాయకులు**

**ఎల్కతుర్తి జూన్ 07 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకాన్ని నిధులు తగ్గింపు మూలంగా గ్రామీణ పేదలకు జీవన ఉపాధిగా ఉపయోగపడవలసిన ఉపాధి హామీ పథకం మృత్యుకోరలుగా మారిందని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి ఆరోపించారు. ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన కట్కూరి మొగిలి 55 ఉపాధి హామీ పథకం భాగంగా బుధవారం ఉదయం పనిచేస్తుండగా ఎండ తీవ్రతకు అస్వస్థతకు లోనై మృతి చెందాడు. మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ గ్రామీణ పేదలకు జీవనోపాధిగా ఉపయోగపడే పనిని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి



పథకానికి నిధులను తగ్గించడం మూలంగా పని ప్రదేశంలో కూలీలకు కావలసిన మంచి నీరు , టెంటు సౌకర్యాలు, ప్రాథమిక చికిత్స అందించడానికి కావలసిన వైద్య పరికరాలు సైతం లేకుండా ఉన్నాయి. అందుకు సరిపడా నిధులలో కోత పెట్టడం మూలంగా పని ప్రదేశంలో కావలసిన సదుపాయాలు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. పనిచేసే ప్రదేశాలలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. అధికారులు పని ప్రదేశాల్లో కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మారుపాక అనిల్ కుమార్ డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ , మండల కార్యదర్శి ఊటుకూరి రాములు, మద్రి శ్రీనివాస్, శనిగరం రాజకుమార్, కామెర వెంకటరమణ,నిమ్మల మనోహర్, మాలోత్ శంకర్ నాయక్ మరిపెల్లి తిరుమల, గడ్డం రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఆర్టీసి సేవలు

**మెరుగైన సేవలకై విలేజ్ ఆఫీసర్లుగా ఆర్టీసి ఉద్యోగులకు బాధ్యతలు : డి.ఎం. వెంకట నర్సప్ప**

**జగిత్యాల జూన్ 07 (ప్రజామంటలు):** గ్రామ గ్రామాన ఆర్టీసి సేవలు మరింత విస్తృత స్థాయిలో అందించాలన్న లక్ష్యంతో... తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసి ఎం.డి. సజ్జనార్ వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రామ గ్రామాన ఆర్టీసి విలేజ్ ఆఫీసర్స్ ద్వారా ఆర్టీసి సేవలను ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల ఆర్టీసి డిపో పరిధిలోని గ్రామాల్లో విలేజ్ ఆఫీసర్స్ సేవలను శుక్రవారం ఉదయం ఆర్టీసి డిపోలో ఈ కార్యక్రమంను ఎం.డి. సజ్జనార్ ఆదేశాలమేరకు ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు. డిపో పరిధిలోని గ్రామాల్లో...నాలుగైదు గ్రామాలకు కలిపి ఒక గ్రూప్ గా చేసి, 27 మంది విలేజ్ ఆఫీసర్లుగా ఆర్టీసి ఉద్యోగులకు బాధ్యతలు అప్పజెప్పనున్నట్లు వివరించారు. ఆర్టీసి ద్వారా కల్పిస్తున్న రవాణా సౌకర్యాలను మరింతగా మెరుగు పరచడానికి ఈ కార్యక్రమం



దోహదపడుతుందని అన్నారు.

# సాగునీటి రంగంలో తెలంగాణ సంపూర్ణ అభివృద్ధి

**ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత కెసిఆర్‌దే**

**సాగునీటి దినోత్సవం కార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్లగొండ,జూన్7(ప్రజామంటలు):** సాగునీటి రంగంలో తెలంగాణ సంపూర్ణ అభివృద్ధిని సాధించిందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేసీఆర్(అఓ ఐఅఖీ)నాయకత్వమే శ్రీ రామ రక్షా అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి అధికారం అప్పగిస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తారుగా మారుతుందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో ఇప్పటికే



నిర్మించి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల సందర్భంగా నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి లో సాగునీటి దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వరాష్ట్రంలో తెలంగాణ సాగునీటి రంగం స్వర్ణయుగాన్ని తలపిస్తున్నదని తెలిపారు.

భారీ, మధ్యతరహా ప్రాజెక్టుల నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామల మాగాణంగా సాక్షాత్కరిస్తున్నదని అన్నారు. వేసవిలో సైతం మత్తడి దుంకుతూ అలుగెల్లు తున్న చెరువులూ, ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా రిజర్వాయర్లకు చేరుతున్న నదీజలాలు సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయన్నారు. రాష్ట్రం అన్నపూర్ణగా అవతరించి దేశానికే అన్నం పెడుతున్నదని వెల్లడించారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు సాగునీటి రంగంలో తీరని అన్యాయం జరిగిందని, రైతాంగం అప్పుల బాధలతో ఆత్మహత్యల పాలయిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం పదవి కోసం పాతికమంది కొట్టుకుంటున్నారని విమర్శించారు. జిల్లాలో లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరు అందించేందుకు 674 కోట్ల 67 లక్షల రూపాయల అంచనాతో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రారంభించి ఇప్పటి వరకు 524 కోట్ల 92 లక్షల రూపాయలు ఖర్చు చేశారని వివరించారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద జిల్లాలో మొత్తం ఆయకట్టు 3 లక్షల 61 వేల ఎకరాలకు నీరు అందించేందుకు 6 వేల 190 కోట్ల రూపాయల అంచనాతో ప్రారంభించి 2 వేల 882 కోట్ల 21 లక్షల రూపాయలు ఖర్చు జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఇరిగేషన్ శాఖ సీఈ అజయ్ కుమార్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, రిటైర్డు సీఈ శ్యామ్ ప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ ఇంజినీర్ రమణ నాయక్, మున్సిపల్ చైర్మన్లు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విధి నాటకమా

**(కవిత)**

విధిన ఆడిన నాటకమా !
మనిషి చేసిన తప్పిదమా !
అధికారుల నిర్లక్ష్యమా !
కోరమండల్ రూపంలో
మృత్యుమృదంగం మోగింది
ఎన్నో ఆర్తనాదాలు మరెన్నో
హృదయ విదారక దృశ్యాలు

నిద్రలో నుంచి మృత్యువు ఒడికి ఓరిగారు
కళ్ళు బైర్లుగోలిపే దృశ్యాలు
తునా తునకలైన శరీర భాగాలు
రక్తంతో తడిసిన బహానగ బజార్
వందల కొద్ది శవాలు
ఎంత మంది తల్లుల గర్భశోకమో !
ఎన్ని జీవితాలు నరకప్రాయమో
ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయో

ఈ గర్భశోకాన్ని తీర్చేదెవరు ?
చిద్రమైన బ్రతుకులకు భరోసానిచ్చేదెవరు ?
ఈ కన్నీళ్లను తుడిచేది ఎవరు?
విధి ఆడిన నాటకమా!
మానవ తప్పిదమా !

రచన:
చాపల మహేందర్,
జనగామ
9949864152



# యాదాద్రి వద్ద ట్రాఫిక్ పోలీసుల వేధింపులు

**చలాన్ల పేరుతో భయపెడుతున్న తీరు సరికాదు**

**రాచకొండ కమిషనర్‌కు విహెచ్‌పి నేతల ఫిర్యాదు**

**యాదాద్రి,జూన్7(ప్రజామంటలు):** దేవాలయాల వద్ద ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. సోమవారం ఉదయం రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ షింగ్ చౌహాన్‌ను విశ్వహిందూ పరిషత్ నేతలు కలిశారు. రాచకొండ కమిషనర్ పరిధిలో గల దేవాలయాల అన్నింటి దగ్గర ట్రాఫిక్ పోలీసుల వేధింపులు మానుకోవాలని వినతి చేశారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలతో పాటు గుట్టకు వెళ్లే రహదారిలో భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. పొల్యూషన్, పెండింగ్ చలాన్లు చెల్లించాల్సిందేనని పోలీసులు హుకుం జారీ చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం వీహెచ్‌పీ నేతలు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యంత పవిత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులపై చలాన్ల పేరుతో విరుచుకుపడటం ముమ్మాటికి హిందూ ద్రోహమే అని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేవాలయం దగ్గరైనా చలాన్ల పేరుతో వేధింపులకు గురి చేస్తే విశ్వహిందూ పరిషత్ అక్కడికి చేరుకుంటుందని తెలిపారు. రోడ్డుకు ఇరు పక్కన ఎవరికి ఇబ్బంది లేకుండా వాహనాలు నిలిపినా కూడా ఉద్దేశపూర్వకంగా ఫోటోలు తీస్తూ చలాన్ విధిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూవేతరులు ఫుట్‌పాతులతో మొదలుకొని ప్రధాన రోడ్డులను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నా కూడా పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ట్రాఫిక్ ఇబ్బందులను గురిచేస్తున్న వారిని వెంటనే రోడ్లపై తొలగించాలని డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్, సహకార్యదర్శి భానుప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, నాయకులు కిషోర్, చైతన్య తదితరులు కమిషనర్‌ను కలిసినవారిలో ఉన్నారు.







## నా బలం, బలగం, బంధువులు..

# నా విద్యార్థులే....

**ఏనుగు సుదర్శన్ రెడ్డి రిటైర్డ్ ఎంఈఓ**

**భీమదేవరపల్లి జూన్ 07 (ప్రజామంటలు):** నా బలం, నా బలగం, నా బంధువులు, నా విద్యార్థులే అని రిటైర్డ్ ఎంఈఓ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. వివరాల్లోకి వెళితే గత ఆదివారం 1988-89 విద్యార్థులు 34 సంవత్సరాల తర్వాత నిర్వహించుకున్న ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అన్నారు. నా బంధువుల కార్యక్రమాలకు వెళ్లకున్నా నా పూర్వ విద్యార్థుల ప్రతి కార్యక్రమంలో నేను పాల్గొంటానని అన్నారు. ఈ సందర్భంగా పలువు అధ్యాపకులు మాట్లాడుతూ, పదవీ విరమణ పొంది శేష జీవితాన్ని గడుపుతున్న మాకు ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు మాకు నూతన ఉత్సాహాన్ని ఇస్తున్నాయని అన్నారు ఇలాగే ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ కలయికలతో అందరూ ఉత్సాహంగా పాల్గొని ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పేదవారికి చేతనేనంత సహాయం అందించి వారిని మన బలగములో కలుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరాల రమ, కాసగొని రాధిక, వంగ రేణుక, చిదురాల ఉషశ్రీ, గుడికందుల పద్మ, ఉన్ని శ్రీదేవి, గుడికందుల విజయలక్ష్మి, శారద, రేఖ, చిదురాల హైమావతి, బత్తిని శ్రీదేవి, మేర సుజాత, జోగుల పద్మ, శ్యామల, మోకిడి లీల, రాజేశ్వరి, ఐనవోలు మంజుల, యశోద అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కుల, చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం

**ఇబ్రహీంపట్నం జూన్ 07 (ప్రజామంటలు):** మండలంలోని వివిధ గ్రామాలలో వెనుకబడిన తరగతులకు చెందిన కుల చేతి వృత్తి వారికి తెలంగాణ ప్రభుత్వం ఒక లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం చేస్తుందని 18 నుంచి 55 సంవత్సరాల



లోపు వారు ఈనెల 20వ తారీకు లోపు మీసేవ కేంద్రాల్లో అప్లికేషన్ చేసుకోవాలని, అర్హులైన వారికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మంజూరు చేయిస్తారని ఎంపీపీ జాజాల భీమేశ్వరి పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇట్టి లబ్ధిదారులు గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ధి పొందని వారు అర్హులు. మరియు లబ్ధిదారులు గ్రామీణ ప్రాంతంలో సంవత్సరంనకు 1,50,000 రూపాయలు వార్షిక ఆదాయం కలిగి ఉండవలెను అని తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు విద్యార్థుల దగ్గర అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలి

**జనగామ జూన్ 07 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో ఎప్పుడు లేని విధంగా ప్రతి ప్రైవేట్ పాఠశాలలో డోనేషన్ ఫీజు అని ఒక్కో విద్యార్థి దగ్గర కనీసం 15 వేల వరకు వసూలు చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ ఆరోపించారు. సమావేశంలో మాట్లాడుతూ.... కొన్ని పాఠశాలలు ఎలాంటి పర్మిషన్స్ లేకుండా నడుపుతున్న పట్టించుకొవడం లేదన్నారు. జనగామలో పెర్మిషన్స్ ఉన్న పాఠశాలలు ఎన్ని, ఎన్ని పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయో అధికారులు ప్రజలకి వెల్లడించా



లన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వారిపైన, నడుస్తున్న కళాశాలలు పాటశాలలపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అధికారులపై ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరి, గోపిచంద్ గౌడ్, జాన్, గణేష్, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ నెట్ వర్క్ నుండి మంటలు



**కోరుట్ల టౌన్ జూన్ 07 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం జవహర్ రోడ్ హనుమాన్ దేవాలయం వద్ద గల విద్యుత్ స్థంబానికి అమర్చిన ప్రైవేట్ నెట్ వర్క్ కు సంభందించిన బాక్స్ నుండి మంటలు రావడంతో చుట్టు ప్రక్కల ఉన్న వారు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను ఆర్పీ ప్రైవేట్ నెట్ వర్క్ వారిని పిలిచి తగు సూచనలు ఇచ్చారు.

# ఎన్‌బీకే 108 చిత్రం బిజీలో బాలకృష్ణ

టాలీవుడ్ హీరో నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం ఎన్‌బీకే 108తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. అనిల్ రావిపూడి దర్శకత్వంలో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. ఎన్‌బీకే 108 పవర్ ఫుల్ టైటిల్‌ను జూన్ 8న లాంఛ్ చేస్తున్నట్టు అనిల్ రావిపూడి టీం అప్‌డేట్ ఇచ్చేసింది. తాజాగా ఎన్‌బీకే 108 టీం అభిమానులకు మరో క్రేజీ న్యూస్ అందించింది. వర్కింగ్ టైటిల్‌కు తగ్గట్టుగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 108 హోర్డింగ్స్‌తో టైటిల్ లాంఛ్ చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. తాజా వార్తతో ఫుల్ ఖుషీ అవుతున్నారు అభిమానులు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రంలో పెళ్లి సందడి ఫేం శ్రీలీల కీలక పాత్రలో నటిస్తోంది. శ్రీలీల ఈ చిత్రంలో బాలయ్య స్నేహితుడు శరత్‌కుమార్ కూతురిగా కనిపించబోతుందట. ఇప్పటివరకు రాయలసీయ యాసలో అభిమానులకు కావాల్సిన ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించిన బాలయ్య.. తాజా ప్రాజెక్ట్‌లో తెలంగాణ యాసలో సరికొత్త వినోదాన్ని అందించబోతున్నాడని చెప్పాడు అనిల్ రావిపూడి. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు.

అఖండ, వీరసింహారెడ్డి చిత్రాలకు గూస్ బంప్స్ తెప్పించే బీజీఎం, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించిన ఎస్ థమన్ మరోసారి సంగీతం అందించేందుకు రెడీ అవుతున్నాడు.



# అయ్యో అనుపమ వేదాంతం మాట్లాడుతుందే!

తెలుగు తెర మీద మెరిసిన మలయాళీ బ్యూటీలలో అనుపమ పరమేశ్వరన్ కూడా ఒకరు. మలయాళంలో తెరకెక్కిన ప్రేమమ్ అనే సినిమా ద్వారా ఆమె హీరోయిన్ గా పరిచయమైంది. ఆ ఒక్క సినిమా అనుపమ పరమేశ్వరన్ కు సూపర్ క్రేజ్ తెచ్చి పెట్టింది. ఆ తర్వాత కోడి అనే సినిమాతో తమిళ సినీ పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చి అక్కడ కూడా చాలా సినిమాల్లో నటించింది. ఇక తెలుగులోను ప్రేమమ్ సినిమాలో నటించి ఒక్కసారిగా అందరి దృష్టిని తన వైపు తిప్పేసుకుంది. కాటుక కళ్ళు.. లంగా వోణీలో కనిపిస్తూ అందరినీ మైమరిపించింది. ప్రస్తుతానికి ఆమె తమిళంలో జయం రవి హీరోగా నటిస్తున్న సైరన్ అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాకి సంబంధించి ఒక ప్రెస్ మీట్ లో పాల్గొని పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంటూ వచ్చింది. ఈ క్రమంలోనే తన మనసుకు కష్టమైన విషయాలు బాధించే విషయాలను సాధ్యమైనంత త్వరగా మరిచిపోవడానికి ప్రయత్నిస్తానని ఆమె చెబుతోంది.



తాను చాలా పాజిటివ్‌గా ఉండే వ్యక్తినని చెబుతూనే తనకు ఏదైనా నచ్చకపోతే మొహం మీదే నిర్మొహమాటంగా చెప్పేస్తానని ఆ తర్వాత దాని గురించి మరిచిపోతానని ఆమె చెప్పుకోస్తోంది. ఇక జీవితం అనేది చాలా చిన్నదని చెప్పుకొచ్చిన అనుపమ పరమేశ్వరన్ ఈ లోకంలో ఎంత కాలం ఉంటామో తెలియదు వెళ్లే సమయం ఎప్పుడు వస్తుందో కూడా తెలియదు అంటూ వేదాంతం మాట్లాడుకొచ్చింది. జీవితంలో ఎదురైన ఆటంకాలు సమస్యలు మనసులో ఉంచుకుని మనలో శక్తిని వృథా చేసుకోరాదని ఆమె అభిప్రాయపడింది. ఎలా అయితే సీసీ కెమెరాలలో ఉన్న విజువల్స్ అన్ని నెల తర్వాత డిలీట్ అయిపోతాయో మన మనసును కూడా అలాగే ఉంచుకోవాలంటూ ఆమె ఒక ఆసక్తికరమైన సలహా ఇచ్చింది. ఇక తెలుగులో ఆమె చివరిగా కార్తికేయ 2 అనే సినిమాతో హిట్టు అందుకుంది. ఆ తర్వాత బటర్ ఫ్లై అనే సినిమా చేసింది. కానీ ఆ సినిమా ఆమె కెరీర్ కి పెద్దగా కలిసి వచ్చేలా అయితే కనిపించలేదు. ఇక మరిన్ని సినిమా అవకాశాలు దక్కించుకునే ప్రయత్నాల్లో బిజీబిజీగా గడుపుతుంది అనుపమ.

# ఏకధాటిగా మూవీ షూటింగ్

మహేష్ త్రివిక్రమ్ కాంబోలో తెరకెక్కుతున్న 'గుంటూరు కారం' సినిమా షూటింగ్ పరుగులు పెడుతుంది. అటు మహేష్ అభిమానులతో పాటు ప్రేక్షకులు సైతం ఈ సినిమా గురించి ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. అతడు, ఖలేజా వంటి కల్ట్ క్లాసిక్స్ తర్వాత వీళ్ల కాంబోలో తెరకెక్కుతున్న హాట్రిక్ సినిమా కావడంతో అందిరిలోనూ ఎక్కడలేని ఆసక్తి నెలకొంది. దానికి తోడు సూపర్ స్టార్ కృష్ణ బర్త్ డే సందర్భంగా రిలీజైన గ్లింప్స్ కు తిరుగులేని రెస్పాన్స్ వచ్చింది. వచ్చే ఏడాది సంక్రాంతిని టా÷-గ్గ÷ట్ గా పెట్టుకుని చిత్రయూనిట్ శరవేగంగా షూటింగ్ జరుపుతున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా షూటింగ్ కు సంబంధించి ఓ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతుంది. సినిమా కొత్త షెడ్యూల్ జూన్ 12 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. నెలరోజుల పాటు ఈ షెడ్యూల్ జరుగబోతుందట. అంతేకాకుండా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే ఈ సినిమా షూటింగ్ నిర్విరామంగా జరగనున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్లో మహేష్ బాబు, పూజా హెగ్డే, శ్రీలీలతో సహా ప్రధాన తారాగణంపై సీన్స్ చిత్రీకరించనున్నారట. యాక్షన్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పతాకంపై ఎస్.చినబాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. మ్యూజిక్ సెన్సేషన్ థమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. ఇందులో మహేష్ స్టైలిష్ లుక్, యాటిట్యూడ్, మాస్ అప్పియరెన్స్ ఆకట్టుకున్నాయి. మొదటిరోజునే రికార్డు బ్రేకింగ్ వ్యూస్ అందుకుని టాలీవుడ్‌లో హైయస్ట్ వ్యూస్ అందుకున్న గ్లింప్స్‌గా నిలిచింది. ఐదు రోజుల్లో 28.4 మిలియన్ వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఇదిలా ఉంటే.. ఈనెల పన్నెండు నుండి ఈ మూవీ కొత్త షెడ్యూల్ మొదలవబోతున్నట్టు తెలుస్తోంది. దాదాపు ఇరవై ఐదు రోజుల పాటు ఈ షెడ్యూల్ జరగనుంది. హీరోయిన్ శ్రీలీల కూడా షూట్‌లో జాయిన్ అవనున్నట్టు సమాచారం. సంక్రాంతి సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 13న సినిమా విడుదల కానుంది. ఇక ఆగస్టులో మహేష్ బాబు బర్త్ డే సందర్భంగా మరో టీజర్‌ను విడుదల చేయనున్నారు. అతడు, ఖలేజా సినిమాల తర్వాత మహేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.





# సంయుక్తా మీనన్ అందుకు సిద్ధమేనా?

మాలీవుడ్ భామల్ని బోల్డ్ పెర్ఫార్మెన్స్ కి కన్విన్స్ చేయడం అంత వీజీకాదు. స్కిన్ షో చేయాలన్నా? క్లీవేజ్ అందాలు ఆవిష్కరించాలన్నా! ఇంటిమేట్ సన్నివేశాల్లో నటించాలన్నా! ససేమీరా అంటారు. ఈ విషయంలో కొత్తగా వచ్చే భామలు అస్సలు అంగీకరించరు. డీసెంట్ పాత్రలపై చూపించే శ్రద్ధ బోల్డ్ పాత్రలపై చూపించరు. కేవలం నటనతో మెప్పిస్తామనే కమిట్ మెంట్ తోనే ఉంటారు. అయితే కొన్నాళ్లకి అన్ని పక్కకు పోతాయనుకోండి. అవకాశాలు తగ్గేసరికి ఎలాంటి పాత్రలకైనా సై అంటారు. కీర్తి సురేష్..అనుపమ పరమేశ్వరన్ లాంటి భామలు అలా ఒకే అన్న తర్వాత బిజీ నాయికలుగా మారారు. నో చెప్పిన వారంతా మళ్లీ తిరిగి మాలీవుడ్ కి వెళ్లిపోయారు. అక్కడ తమకు నచ్చిన పాత్రలు చేసుకుంటూ కెరీర్ ని ముందుకు నడిపిస్తున్నారు. మరి హాట్ సంచలనం సంయుక్తా మీనన్ వీళ్లలో ఏ క్యాటగిరీకి చెందింది? అన్నది ఇంకా క్లారిటీ లేదు. అమ్మడికి ఇప్పటివరకూ అలాంటి సన్నివేశం ఎదురవ్వలేదు. 'భీమ్లా నాయక్' తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అందులో డీసెంట్ పాత్రలోనే నటించింది. ఆ తర్వాత 'బింబిసార'..'సార్' లాంటి చిత్రాల్లోనూ అంతే డీసెంట్ గా కనిపించింది. వాటిలో సన్నివేశాలు డిమాండ్ చేయలేదు కాబట్టి సంయుక్త రొమాంటిక్ గా కనిపించాల్సిన అవసరం రాలేదు. ఇటీవలే రిలీజ్ అయిన 'విరూపాక్ష'లోనూ అదే తరహా పాత్ర పోషించింది. అవన్నీ మంచి విజయాలు సాధించాయి. దీంతో బోల్డ్ గా నటించాలి! అన్న ప్రపోజల్ అమ్మడి ముందుకు వెళ్లినట్లు లేదు. సక్సెస్ ల్లో ఉన్నంత కాలం అలాంటి అవకాశాలిస్తామన్నా నో చెప్పిన భామల్నే ఇప్పటివరకూ చూసాం. మరి సంయుక్త ముందుకు అలాంటి ప్రపోజల్ వెళ్తే ఎలా స్పందిస్తుంది! అన్నది ఆసక్తికరం. సంయుక్త వ్యక్తిగతంగా మంచి మాటకారి. ఆ రకంగానూ టాలీవుడ్ లో పాపులర్ అయింది. ఫ్యాన్ ఫాలోయింగ్ ని బిల్డ్ చేసుకుంటుంది. ఈ తరహా స్ట్రాటజీ కొంత వరకూ బోల్డ్ ప్రపోజల్స్ దరి చేరనివ్వకుండా ఆపుతాయి. ఇప్పటికే ఆస్ట్రాటజీ అప్లై చేసింది కాబట్టి అప్పుడే అలాంటి ప్రపోజల్స్ అమ్మడి ముందుకెళ్లే అవకాశం లేదు.

# హద్దులు దాటిన ముద్దులు

**ప్రియా భవాని శంకర్‌తో సూర్య లిప్‌లాక్:**

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఖుషి' సినిమా డైరెక్ట్ చేసిన ఎస్.జె. సూర్య ఇప్పుడు హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా విభిన్న పాత్రలతో మెప్పిస్తున్నాడు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'బొమ్మై' . ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రియ భవానీ శంకర్ నటించింది. అయితే వీరిద్దరూ కలిసి నటించిన ఈ చిత్రంలోని లిప్‌లాక్ సన్నివేశం ఇప్పుడు కోలీవుడ్‌లో చర్చనీయాంశమవుతోంది. కుటుంబ కథా చిత్రాల్లో సంప్రదాయబద్ధంగా కనిపించే ప్రియ భవానీ.. ఇందులో మాత్రం లిప్‌లాక్ సీన్లలో నటించడం ఆమె అభిమానులను ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రాధామోహన్ దర్శకత్వంలో ఎస్స్. జె. సూర్య, ప్రియభవానీ, చాందినీ తమిళరసన్ తదితరులు నటించిన ఈ చిత్రం ఈ నెల 16న విడుదల కానుంది. యువన్ శంకర్ రాజా సంగీతం సమకూర్చిన ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా రిలీజ్ చేశారు.

'బొమ్మలపై అమితమైన ఇష్టంతో ఉండే హీరో.. ఆ బొమ్మలకు ఏమైనా జరిగితే తట్టుకోలేనన్న ఊహాజనిత లోకంలో జీవిస్తుంటాడు. అలా ఒకానొక సందర్భంలో తన హద్దు దాటిపోతాడు. తద్వారా జరిగే విపరీత పరిణామాలు ఏంటన్నదే ఈ చిత్ర కథ. ఈ ట్రైలర్‌లో ప్రియ భవానీ శంకర్ లిప్‌లాక్ సన్నివేశాన్ని పొందు పరిచారు. దీంతో ఇది ఒక్కసారిగా వైరల్ అయింది. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో విడుదల కావాల్సి ఉంది. ఎట్టకేలకు జూన్ 16న ఈ చిత్రానికి మోక్షం లభించనుంది. 'మాన్‌స్టర్' వంటి హిట్ చిత్రం తర్వాత ఎస్.జె. సూర్య, ప్రియా భవానీ శంకర్ మరోసారి ఇందులో జంటగా నటించారు. ఎస్. చంద్రప్రకాష్ జైన్ ఆశీస్సులతో ఎస్.జె. సూర్య సమర్పణలో ఏంజెల్ స్టూడియోస్, ఎంహెచ్ ఎల్ఎల్‌పీ బ్యానరుపై నిర్మాతలు డాక్టర్ వి.మరుదు పాండ్యన్, డాక్టర్ జాస్మిన్ సంతోష్, డాక్టర్ దీపా టి.దురై నిర్మించారు.

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'ఖుషి' సినిమా డైరెక్ట్ చేసిన ఎస్.జె. సూర్య ఇప్పుడు హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా విభిన్న పాత్రలతో మెప్పిస్తున్నాడు. ఆయన హీరోగా నటించిన చిత్రం 'బొమ్మై' . ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రియ భవానీ శంకర్ నటించింది. అయితే వీరిద్దరూ కలిసి నటించిన ఈ చిత్రంలోని లిప్‌లాక్ సన్నివేశం ఇప్పుడు కోలీవుడ్‌లో చర్చనీయాంశమవుతోంది. కుటుంబ కథా చిత్రాల్లో సంప్రదాయబద్ధంగా కనిపించే ప్రియ భవానీ.. ఇందులో మాత్రం లిప్‌లాక్ సీన్లలో నటించడం ఆమె అభిమానులను ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రాధామోహన్ దర్శకత్వంలో ఎస్స్. జె. సూర్య, ప్రియభవానీ, చాందినీ తమిళరసన్



తదితరులు నటించిన ఈ చిత్రం ఈ నెల 16న విడుదల కానుంది. యువన్ శంకర్ రాజా సంగీతం సమకూర్చిన ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా రిలీజ్ చేశారు.

'బొమ్మలపై అమితమైన ఇష్టంతో ఉండే హీరో.. ఆ బొమ్మలకు ఏమైనా జరిగితే తట్టుకోలేనన్న ఊహాజనిత లోకంలో జీవిస్తుంటాడు. అలా ఒకానొక సందర్భంలో తన హద్దు దాటిపోతాడు. తద్వారా జరిగే విపరీత పరిణామాలు ఏంటన్నదే ఈ చిత్ర కథ. ఈ ట్రైలర్‌లో ప్రియ భవానీ శంకర్ లిప్‌లాక్ సన్నివేశాన్ని పొందు పరిచారు. దీంతో ఇది ఒక్కసారిగా వైరల్ అయింది. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో విడుదల కావాల్సి ఉంది. ఎట్టకేలకు జూన్ 16న ఈ చిత్రానికి మోక్షం లభించనుంది. 'మాన్‌స్టర్' వంటి హిట్ చిత్రం తర్వాత ఎస్.జె. సూర్య, ప్రియా భవానీ శంకర్ మరోసారి ఇందులో జంటగా నటించారు. ఎస్. చంద్రప్రకాష్ జైన్ ఆశీస్సులతో ఎస్.జె. సూర్య సమర్పణలో ఏంజెల్ స్టూడియోస్, ఎంహెచ్ ఎల్ఎల్‌పీ బ్యానరుపై నిర్మాతలు డాక్టర్ వి.మరుదు పాండ్యన్, డాక్టర్ జాస్మిన్ సంతోష్, డాక్టర్ దీపా టి.దురై నిర్మించారు.

# పెళ్లి ప్రస్తావనపై ప్రభాస్ డొంక సమాధానం

ఇక్కడే తిరుపతిలోనే.. ఎప్పుడైనా చేసుకుంటా..' ఇది పెళ్లి గురించి ఫ్యాన్స్ అడిగిన దానికి పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ ఇచ్చిన సమాధానం. పెళ్లి ఎప్పుడు చేసుకుంటున్నారు? అని ఫ్యాన్స్ అడిగారు. దానికి ఎవరైనా ఏం సమాధానం చెబుతారు.. 'తొందరలోనే పెళ్లి చేసుకుంటాను'.. లేదంటే 'చెబుతాను ఆ విషయం ఇప్పుడు కాదు' అనో చెప్పేసి మిన్నకుంటారు. అలా కాకుండా 'ఎప్పుడైనా' అంటే ఏమిటి? అర్థం. చేసుకుంటాను అనా? లేక చూద్దాంలే అనా? ఏమీ అర్థం కాకుండా అందరినీ కన్ఫ్యూజ్ చేశాడు ప్రభాస్. 'ప్రభాస్ ఏం చెప్పాడ్రా?'



అంటూ ఇప్పుడిదే డిస్కషన్ సోషల్ మీడియాలో జరుగుతోంది. మొత్తంగా అయితే మరోసారి పెళ్లిపై ప్రభాస్ మాట దాట వేశాడనేది ఇక్కడ క్లియర్‌గా తెలిసిపోతుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206, PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO , RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com